


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 142 | గురువారం 28 - 05 -2026 | పేజీలు : 12 | No: KNL/3-77(D)/2026-2028 | వెల-3


## ఐపీఎల్-2026 ఫైనల్లోకి దూసుకెళ్లిన ఆర్సీబీ..



## మహానాడు అనేది కేవలం ఒక సామాన్య సభ కాదు



పసుపు సైన్యం గర్జన

మహానాడు అన్న శబరి

టీడీపీ కార్యకర్తల ఇంట్లో

యోధులు పుడతారని వ్యాఖ్య

వైసీపీ విధ్వంసకర పాలనతో

ప్రజలు తీవ్రంగా

నష్టపోయారన్న శబరి

## టీడీపీ మహానాడుపై రోజా తీవ్ర విమర్శలు



'మహానాడు'ను 'దగానాడు'గా అభివర్ణించిన రోజా

అక్రమ కేసులతో వైసీపీ నేతలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపాటు

సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ ఎలా అయ్యాయో చెప్పాలని డిమాండ్

# మంత్రి vs మాజీ ఎమ్మెల్యే

# ఆటోనగర్ వేదికగా సవాళ్లు





నంద్యాల బ్యూరో మే,27(నంది పత్రిక)




టిడిపిలో ముదురుతున్న విభేదాలు

విభేదాలతో నంద్యాల నియోజకవర్గంలో మహానాడు అట్టర్ ప్లాప్

ఆటోనగర్ పై ఇతరులు జోక్యం చేసుకుంటే సహించే ప్రసక్తే లేదు... --మంత్రి ఫరుక్

ఆటోనగర్ అవినీతి అక్రమాలను బయట పెట్టిస్తా... --మాజీ ఎమ్మెల్యే

మంత్రి, మాజీ ఎమ్మెల్యేల రెచ్చగొట్టే మాటలతో అయోమయంలో టిడిపి కార్యకర్తలు

టిడిపి వర్గ విభేదాలతో వచ్చే స్థానిక ఎన్నికల్లో

టిడిపి ఘోర పరాజయం తప్పదు అంటున్న నిపుణులు

టిడిపి అధిష్టానం నంద్యాల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని టిడిపి కార్యకర్తల మనవి

## టీడీపీ ఆవిర్భావమే ఒక తిరుగులేని చరిత్ర



రికార్డులు సృష్టించడం

టీడీపీకి కొత్త కాదన్న అనిత

మహానాడు ద్వారా ప్రతి

హృదయానికి పార్టీ

చేరుతోందని వ్యాఖ్య

చంద్రయ్య కుటుంబానికి

ప్రభుత్వం అండగా

నిలిచిందన్న అనిత

## నీది టెన్త్ పేపర్ కొట్టేసిన హిస్టరీ.. నాది స్టాన్‌ఫోర్డ్ హిస్టరీ:



మూడు అక్షరాల బ్రాండ్ సీబీఎన్ అన్న లోకేశ్

భవిష్యత్తును ముందుగానే చూసే లీడర్ చంద్రబాబు అని కితాబు

గొడ్డలి పార్టీ అంటే సైకోకి కోపం వచ్చిందట అని ఎద్దేవా

ఇకపై ప్రతి ఎన్నికలో మనమే గెలవాలని పార్టీ శ్రేణులకు పిలుపు

డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ మన బలమని వ్యాఖ్య




# మంగళగిరిలో టీడీపీ హైబ్రిడ్ మహానాడు




వచ్చే ఎన్నికల్లోనూ అది రిపీట్ అవ్వాలి: మహానాడులో చంద్రబాబు

వచ్చే ఎన్నికల్లో 2024 విజయాన్ని పునరావృతం చేయాలని శ్రేణులకు చంద్రబాబు పిలుపు


జనసేన, బీజేపీలతో కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ నేతలకు సూచన

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం

ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేసిన సీఎం

రాష్ట్రానికి రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని వెల్లడి

2024 సార్వత్రిక ఎన్నికల్లో సాధించిన అద్భుత విజయాన్ని రాబోయే ఎన్నికల్లోనూ పునరావృతం చేయాలని, ఇందుకోసం మిత్రపక్షాలతో కలిసికట్టుగా పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం ప్రారంభమైన టీడీపీ వార్షిక మహానాడులో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. అహం వీడి జనసేన, బీజేపీ నేతలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని పార్టీ కార్యకర్తలకు ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.ఎన్నికలు ఏదైనా పార్టీకి గెలుపే ముఖ్యమని, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని చంద్రబాబు సూచించారు. ప్రజల కోసం పనిచేస్తూ, గెలుపే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. తీవ్ర సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు తమ కూటమి ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు సామాజిక భద్రతా పింఛన్ల కింద రూ. 63,000 కోట్లు పంపిణీ చేశామని, సంక్షేమ రంగంలో ఇది ఒక రికార్డు అని పేర్కొన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ గౌరవాన్ని నిలబెట్టేందుకు కట్టుబడి ఉన్నామని చంద్రబాబు అన్నారు. మహిళలకు ఆస్తి హక్కులు కల్పించడం నుంచి 'తల్లికి వందనం' పథకం వరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లతో పాటు, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలయ్యే వరకు టీడీపీ వారికి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో మహిళలను శక్తిమంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈసారి హైబ్రిడ్ పద్ధతిలో మహానాడు నిర్వహిస్తున్నప్పటికీ, స్ఫూర్తి, సిద్ధాంతాలు మాత్రం మారలేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తిండి, గూడు, భద్రత అనే ప్రాథమిక అవసరాలను అందించే సంక్షేమ సూత్రాలపైనే టీడీపీ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. 'విజన్ పాలిటిక్స్'ను ప్రవేశపెట్టింది టీడీపీయేనని, ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల పునరుజ్జీవనానికి ప్రతీక అని ఆయన అన్నారు. "దేశ గౌరవానికి జాతీయ జెండా ఎలాగో, తెలుగు ప్రజల గౌరవానికి, ఆత్మగౌరవానికి పసుపు జెండా ప్రతీక వంటిది" అని ఆయన ఉద్ఘాటించారు. గత 45 ఏళ్లుగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం టీడీపీ నిరంతరం పోరాడుతోందని, దాడులు, హింస, హత్యారాజకీయాలు, తప్పుడు కేసులు ఎదురైనా ప్రజల పక్షాన తమ పోరాటం ఆగలేదని అన్నారు.టీడీపీ కేవలం తక్షణ ఎన్నికల రాజకీయాల కోసం కాకుండా, తరతరాల మార్పు కోసం పనిచేసే ఒక రాజకీయ ఉద్యమం అని చంద్రబాబు అభివర్ణించారు. "మేము వచ్చే ఎన్నికల కోసం కాదు, వచ్చే తరం కోసం పనిచేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా జెన్ జెడ్, జెన్ ఆల్ఫా, యువతరం ఆకాంక్షల చుట్టూ రాష్ట్ర ప్రభుత్వ దీర్ఘకాలిక దార్శనికత రూపుదిద్దుకుంటోందని సంకేతమిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్పేస్ టెక్నాలజీ, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాలకు గమ్యస్థానంగా మారుస్తామని చంద్రబాబు ప్రకటించారు. యువతను వ్యవస్థాపకత, ఆవిష్కరణల దిశగా ప్రోత్సహిస్తామన్నారు. "ఒక కుటుంబం- ఒక పారిశ్రామికవేత్త", స్టార్టప్‌ల ప్రోత్సాహం, మెగా డీఎస్సీ, ఉద్యోగ కల్పన లక్ష్యాలు వంటివి యువతకు అవకాశాలు కల్పించేందుకు రూపొందించిన ప్రణాళికలో భాగమని వివరించారు.



# మంత్రి వర్సెస్ మాజీ ఎమ్మెల్యే

రాజకీయాలకతీతంగా ఆటోనగర్ సంక్షేమానికి కృషి చేస్తాను. ఆటోనగర్ పై ఇతరులు జోక్యం చేసుకుంటే సహించే ప్రసక్తే లేదు. ఆటోనగర్ అభివృద్ధికి రూ10 కోట్ల వ్యయంతో ప్రతిపాదనలు పంపాం. ఆటోనగర్లో సెంట్రల్ లైటింగ్ మౌలిక వసతుల కల్పనకు హామీ ఇస్తున్నాం... ---రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి,,ఎన్ ఎండి ఫరుక్.ఆటోనగర్ వాసులకు అండగా ఉంటూ, ఆటోనగర్లో జరుగుతున్న అవినీతి అక్రమాలను ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాను. ఆటోనగర్ అక్రమాలు ఆర్డిఓ విచారణలో బట్టబయలు.. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి.. పైన మాట్లాడిన మంత్రి, మాజీ ఎమ్మెల్యే మాటలు ఒక్కసారిగా పరిశీలిస్తే... నంద్యాల జిల్లా కేంద్రంలోని టిడిపి రాజకీయం ఆటోనగర్ వేదికగా ఒక్కసారిగా వేడెక్కినట్లు కనిపిస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు అవుతున్నప్పటికీ ఇన్ని రోజులు మౌనంగా ఉన్న టిడిపి వర్గ విభేదాలు ఒక్కసారిగా బట్ట బయలు అయ్యాయి. వచ్చే స్థానిక, మున్సిపల్ ఎన్నికల లక్ష్యంగానే ఈ సవాలు ముదురుతున్నట్టు సమాచారం. వివరాల్లోకి వెళితే... రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ 1985 సంవత్సరం నుంచి తెలుగుదేశం పార్టీకి నమ్మినబంటుగా ఉంటూ మున్సిపల్ , విద్య, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రులుగా పని చేసి, శాసనసభాపతిగా కూడా పనిచేశారు. 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పై గెలుపొంది టిడిపి క్యాబినెట్లో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. అయితే సజావుగా సాగుతున్న మంత్రి ఇలాకలో అదే పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి నంద్యాల శివారులోని ఆటోనగర్లో రూ. 100 కోట్ల అవినీతి జరిగిందని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడడంతో ఒక్కసారిగా టిడిపి నాయకులు, కార్యకర్తలు అవక్కాయ్యారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడిన మాటలకు దీటుగా అదే స్థాయిలోనే మంత్రి ఫరూక్ మాట్లాడడం టిడిపి నాయకులు, కార్యకర్తలలో అలజడి మొదలైంది. ఇదిలా ఉంటే భూమా బ్రహ్మానందరెడ్డి ఈ ఆటో నగర్ లో జరుగుతున్న అవినీతి గురించి ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో మంత్రి పఫరూక్ ఈ మాజీ ఎమ్మెల్యే పై కస్సు బుస్సు గా ఉన్నట్లు సమాచారం.

**మున్సిపల్, స్థానిక ఎన్నికల లక్ష్యంగా...**

2017 బై ఎలక్షన్ లో టిడిపి తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందిన భూమా బ్రహ్మానందరెడ్డి కేవలం రెండు సంవత్సరాల లోనే మంచి పేరు సంపాదించుకున్నారు. 2019 ఎన్నికల్లో టిడిపి తరఫున సీటు దక్కించుకున్నప్పటికీ శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. అయినప్పటికీ 2019 నుంచి 2024 వరకు నంద్యాల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్తగా పని చేస్తూ నిత్యం ప్రజల మధ్యలో ఉన్న నేతగా గుర్తింపు పొన్నారు. అయితే 2024 ఎన్నికల్లో చివరి వరకు ఆయన పేరు ఉన్నప్పటికీ చివరి క్షణంలో ఎన్ ఎం డి ఫరూక్ కు టికెట్ కేటాయించడం ఆయన భారీ మెజార్టీతో గెలిచి కేబినెట్లోకి వెళ్లిపోయారు. అక్కడి నుంచి భూమ బ్రహ్మానందరెడ్డి, ఆయన కార్యకర్తలు నాయకులకు తీవ్ర నిరాశ రాశా ఎదురయింది.

అయితే ప్రస్తుతం వచ్చే స్థానిక, మున్సిపల్ ఎన్నికల్లో తమ సత్తా చాటెందుకు భూమ వర్గం సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

**అయోమయంలో టిడిపి కార్యకర్తలు..**

మంత్రి, మాజీ ఎమ్మెల్యేల మధ్య జరుగుతున్న వర్గ పోరు వల్ల టిడిపికి గట్టి ఎదురు దెబ్బ తగులుతుందని పార్టీ కార్యకర్తలు గుసగుసలు వినబడుతున్నాయి. నంద్యాలలో టిడిపి పై అధిష్టానం కాని దృష్టి ఉంచి పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని పార్టీ కార్యకర్తలు అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నారు. పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో నంద్యాలలో టిడిపి పార్టీ బలహీనమయ్యే అవకాశం ఉందని పలువురు నిపుణులు చర్చించుకుంటున్నారు. పార్టీ నాయకత్వం నంద్యాలలో జరుగుతున్న వివాదాలపై చర్యలు తీసుకొని ఆటోనగర్ యొక్క సమస్యను పరిష్కరించాలని నంద్యాల వాసులు కోరుతున్నారు.

**మహానాడు అట్టర్ ఫ్లాప్...**

నంద్యాల నియోజకవర్గంలో బుధవారం జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం అట్టర్ ఫ్లాప్ అయినట్టు సోషల్ మీడియా వేదికగా కొడై కుస్తుంది. అయితే ఈ కార్యక్రమం విఫలం కావడానికి ప్రధాన కారణం మంత్రి, మాజీ ఎమ్మెల్యేల వర్గ పోరెనని టిడిపి నాయకులు కార్యకర్తలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనాప్పటికీ టిడిపి పార్టీకి కంచుకోటగా ఉన్న నంద్యాల నియోజక వర్గంపై అధిష్టానం ఫోకస్ చేసి , నాయకులందరినీ ఒకే తాటిపైకి తీసుకొచ్చి వచ్చే స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి జెండా రెపరెపలాడే విధంగా చూడాలని టిడిపి నాయకులు కార్యకర్తలు కోరుకుంటున్నారు..

# మహానాడు అనేది కేవలం ఒక సామాన్య సభ కాదు: బైరెడ్డి

తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కేవలం ఒక సామాన్య సభ కాదని, అది పసుపు సైన్యం గర్జన అని టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి అభివర్ణించారు. మహానాడు వేదికగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడిన ఆమె, కార్యకర్తలపై ప్రశంసల జల్లు కురిపిస్తూ సభలో సరికొత్త ఉత్తేజాన్ని నింపారు. ఈ సందర్భంగా బైరెడ్డి శబరి చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. “ప్రతి ఇంట్లో పిల్లలు పుడతారు.. కానీ తెలుగుదేశం కార్యకర్తల ఇంట్లో మాత్రం యోధులు పుడతారు“ అంటూ ఆమె వ్యాఖ్యానించారు. తామంతా పార్టీ కోసం, తమ అధినేత చంద్రబాబు కోసం, పార్టీ ఆశయాల కోసమే అంకితభావంతో పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ మహానాడు రాబోయే రోజుల్లో రాష్ట్ర భవిష్యత్తును మార్చబోయే ఒక మహా సంకల్ప సభ అని బైరెడ్డి శబరి పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సంక్షేమాన్ని చేరవేస్తూ, సువర్ణ పాలన అందించడమే తెలుగుదేశం పార్టీ ఏకైక లక్ష్యమని ఆమె పునరుద్ఘాటించారు. అభివృద్ధి, సంక్షేమం టీడీపీ నినాదమైతే... హత్యలు, అవినీతి, దోపిడీ అనేది వైసీపీ నినాదమని ఎద్దేవా చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అరాచకాలు జరిగాయంటూ ఆమె ఈ వేదికపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ విధ్వంసకర పాలన వల్ల సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, బాధపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ కక్షసాధింపుల్లో భాగంగానే గత ఐదేళ్లలో టీడీపీ నేతలు, కార్యకర్తలపై అక్రమంగా తప్పుడు కేసులు బనాయించి, తీవ్రంగా హింసించారని ఎంపీ బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేశారు. నాటి వేధింపులను తట్టుకుని నిలబడిన కార్యకర్తల అండతోనే ఈరోజు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఆమె కొనియాడారు.

# టీడీపీ మహానాడుపై రోజా తీవ్ర విమర్శలు

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా వైసీపీ నేతలు విమర్శల జోరు పెంచారు. తాడేపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి ఆర్కే రోజా కూటమి పాలనపై, ముఖ్యంగా నారా లోకేశ్ పదోన్నతిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.టీడీపీ నిర్వహిస్తున్న మహానాడును ‘దగానాడు’గా అభివర్ణించిన రోజా... వైసీపీ నేతలను అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో జగన్ చేసిన అభివృద్ధి పనులను తమ ఖాతాలో వేసుకుంటూ క్రెడిట్ చోరీ చేస్తున్నారని మండిపడ్డారు. ఈ రెండేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం సొంతంగా ప్రారంభించి పూర్తి చేసిన ఒక్క పనినైనా చూపించగలదా అని ప్రశ్నించారు. అలాగే ఎన్నికల ముందు ప్రకటించిన ‘సూపర్ సిక్స్‘ పథకాలు ఏమయ్యాయని, అవి సూపర్ హిట్ ఎలా అయ్యాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నారా లోకేశ్ విద్యాశాఖ మంత్రి కాగానే రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కుంటుపడిందని విమర్శించిన రోజా... మంత్రిగానే సరిగ్గా పని చేయని లోకేశ్‌ను ఇప్పుడు ఏకంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎలా చేశారని నిలదీశారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రశ్నిస్తానన్న నాయకుడు (పవన్ కల్యాణ్) ఇప్పుడు ఎక్కడ ఉన్నారో, ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. మహానాడులో లోకేశ్ ప్రకటించిన 33 శాతం మహిళా రిజర్వేషన్లపై స్పందిస్తూ.. గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ఇవ్వలేదని, ఇప్పుడే ఎందుకు అన్నీ గుర్తుకు వస్తున్నాయని ప్రశ్నించారు. కూటమి మోసాలను ఎండగట్టేందుకు జూన్ 4 నుంచి వైసీపీ ప్రజల్లోకి వెళుతుందని రోజా స్పష్టం చేశారు.

# పండుగ వాతావరణంలో మహానాడు





## ఆళ్లగడ్డలో పది చోట్ల మహానాడు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధిమే 27 : నంది పత్రిక** ఆళ్లగడ్డలోని ఆరు మండలాలలో పది చోట్ల మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. పట్టణంలోని డాక్టర్ రామలింగారెడ్డి కళ్యాణ మండపం హాల్ లో మహానాడు మీచువల్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, జగద్విఖ్యాత్ రెడ్డి లు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్క్రీన్ లో మహానాడు లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఇతర మంత్రులు ఎమ్మెల్యేలు టిడిపి నాయకులు తెలియజేసిన వివిధ అంశాలను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తో పాటు ఆళ్లగడ్డ పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు శ్రద్ధగా విన్నారు. అనంతరం ఏమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ తాలూకాలో 10 చోట్ల మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిం చామన్నారు. మహానాడు కార్యక్రమాలకు వివిధ మండలాలలో కార్యకర్తలు నాయకులు, మహిళలు సైతం పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ తాలూకా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భూమా కుటుంబ అభిమానుల మధ్యలో మహానాడు కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇస్తున్న సంక్షేమ పథకాల అన్ని ప్రజలందరికీ

అందుతున్నాయని అభివృద్ధి సంక్షేమాన్ని సమపాలుగా చేయడం ముఖ్యమంత్రి ఉన్నారు. ఈ మహానాడు కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష, నాగిరెడ్డి పల్లె శేఖర్ రెడ్డి, పడకండ్ల సుధాకర్ రెడ్డి, జాఫర్ రెడ్డి, బీరువాల భాస్కర్ , శ్రీనివాసరెడ్డి నరసయ్య,నాగాంజనేయులు, సీనియర్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# టీడీపీ ఆవిర్భావమే ఒక తిరుగులేని చరిత్ర

రికార్డులు సృష్టించడం తెలుగుదేశం పార్టీకి కొత్త కాదని, ఆ పార్టీ ఆవిర్భావమే ఒక తిరుగులేని చరిత్ర, సంచలనమని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న మహానాడు వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రస్తుతం హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్న ఈ మహానాడు ద్వారా గ్రామ గ్రామానికి, ప్రతి కార్యకర్త హృదయానికి పార్టీ చేరుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏడాది మహానాడును ‘స్త్రీశక్తి’ థీమ్‌తో నిర్వహించడం మహిళల ఆత్మగౌరవం, సాధికారత, భద్రత పట్ల టీడీపీకి ఉన్న సంకల్పానికి నిదర్శనమని అనిత పేర్కొన్నారు. మహిళలకు రాజకీయాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతోనే నారా లోకేశ్ 33 శాతం సీట్ల కేటాయింపుపై భారీ ప్రకటన చేశారని గుర్తుచేశారు. ఇదే వేదికపై వైసీపీపై హోంమంత్రి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. “గతంలో ‘జై జగన్’ అనడానికి నిరాకరించి, ‘జై చంద్రబాబు.. జై తెలుగుదేశం’ అన్నందుకు బీసీ కార్యకర్త తోట చంద్రయ్యను గొడ్డలి పార్టీ రౌడీలు నడిరోడ్డుపై గొంతుకోసి చంపారు“ అని మండిపడ్డారు. నాటి జగన్ ప్రభుత్వం ఆ కుటుంబానికి అన్యాయం చేస్తే.. నేడు చంద్రబాబు ప్రభుత్వం వారికి అండగా నిలిచిందని, మహానాడు పండుగ వేళ చంద్రయ్య కుమారుడు వీరాంజనేయులు ప్రభుత్వ ఉద్యోగిగా నియమితులయ్యారని అనిత వెల్లడించారు.

## నీది టెన్త్ పేపర్ కొట్టేసిన హిస్టరీ.. నాది స్టాన్‌ఫోర్డ్ హిస్టరీ:

తెలుగుదేశం పార్టీ పండుగలా జరుపుకునే మహానాడు వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో హైబ్రిడ్ మోడల్ లో వేడుకలు కొనసాగుతున్నాయి. వేడుకల సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబుపై ప్రశంసల జల్లు కురిపించారు. విజనరీ లీడర్ సీబీఎన్ అని కొనియాడారు. “ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మూడు అక్షరాలు చెబితే గౌరవం దక్కుతుంది. ఆ మూడు అక్షరాల బ్రాండ్ సీబీఎన్. ఈ సౌండ్ తాడేపల్లి ప్యాలస్‌కు వినపడాలి.. టీమ్ 11 టీవీలో మహానాడు చూస్తుంది. ఒక్కరితో అయితే పోటీ పడగలం. కానీ ఆయనలో 25 ఏళ్ళ కుర్రాళ్లు ముగ్గురు ఉన్నారు. ఆయన జెట్ స్పీడ్‌లో వెళుతుంటారు. ఆయన స్పీడ్ అందుకోవడానికి మనం కష్టపడుతున్నాం. అప్పుడు కియా... ఇప్పుడు ఫైటర్ జెట్స్. అప్పుడు ఐటీ.. ఇప్పుడు ఏఐ. అప్పుడు హైటెక్ సిటీ.. ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ. అప్పుడు సైబరాబాద్... ఇప్పుడు అమరావతి. భవిష్యత్తును ముందుగానే చూసే విజనరీ మన లీడర్ సీబీఎన్. స్త్రీశక్తిని మహా శక్తిగా మార్చింది, మహిళలకు విద్య, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది, డ్వాక్రా ద్వారా మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది, తన తల్లి పడిన కష్టం మరే తల్లి పడకూడదని దీపం పథకం ప్రవేశపెట్టింది, మహిళలను బస్ కండక్టర్స్ చేసింది మన సీబీఎన్. దేశంలోనే మొదటి మహిళా స్పీకర్‌గా ప్రతిభా భారతిని నియమించింది మన సీబీఎన్. ఎవరైనా మహిళల జోలికి వస్తే అదే వారికి లాస్ట్ డేట్ అని చెప్పిన దమ్మున్న నాయకుడు మన సీబీఎన్“ అని లోకేశ్ ఉద్ఘాటించారు.తెలుగుదేశంలో కార్యకర్తే అధినేత అని లోకేశ్ అన్నారు.. 2019 నుంచి 2024 వరకు పసుపు సైన్యం చేసిన పోరాటం ఒక చరిత్ర. మనం కొట్టిన దెబ్బకి వై నాట్ 175 కాస్తా టీమ్ 11 అయిందని ఎద్దేవా చేశారు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణ మన విధానమని చెప్పారు. దేశవ్యాప్తంగా వచ్చే పెట్టుబడుల్లో ఈరోజు 25 శాతం ఆంధ్రప్రదేశ్ కు వస్తున్నాయని తెలిపారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, ఫైటర్ జెట్ ప్రాజెక్టులు ఏపీకి క్యూకడుతున్నాయని చెప్పారు. “గొడ్డలి పార్టీ అంటే సైకోకి కోపం వచ్చింది అంట. మాది గూగుల్ మీది గొడ్డలి. మాది ఫైటర్ జెట్స్ మీది ఫ్యాక్షన్. మాది కియా మీది కిడ్నాప్. బాబాయిని చంపింది గొడ్డలితో కాదా? తల్లిని ఇంటి నుండి బయటకు గెంటింది నిజం కాదా? చెల్లికి అన్యాయం చేసి ఆస్తులు కొట్టేసింది నిజం కాదా? అందుకే గొడ్డలి పార్టీ అంటున్నాం“ అని చెప్పారు.“నిజం గడప దాటే లోగాని అబద్ధం ప్రపంచం చుట్టి వస్తుంది. బాబాయిని చంపి కత్తి బాబుగారి చేతిలో పెట్టారు. వైసీపీ ఫేక్ ప్రాపగాండాను గట్టిగా తిప్పికొట్టాలి. ఇప్పుడు రోజుకో కుట్రతో వస్తున్నారు. సైకో... నీది టెన్త్ క్లాస్ పేపర్ కొట్టేసిన హిస్టరీ ... నాది స్టాన్‌ఫోర్డ్ హిస్టరీ. టీచర్లను లిక్కర్ షాప్ ముందు నిలబెట్టిన హిస్టరీ నీది... టీచర్లను ట్రైనింగ్ కోసం సింగపూర్ పంపిన హిస్టరీ నాది. 5 సంవత్సరాల్లో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయని హిస్టరీ నీది ... 16,347 టీచర్ పోస్టులు ఒక్కసారిగా భర్తీ చేసిన హిస్టరీ నాది. జాబ్ క్యాలెండర్ అని సాక్షి క్యాలెండర్ చేతిలో పెట్టిన హిస్టరీ నీది ... 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన హిస్టరీ నాది“ అని జగన్ ను ఉద్దేశించి లోకేశ్ ఎద్దేవా చేశారు. ఇక నుంచి మనం గేర్ మార్చాలని, మిషన్ మోడ్‌లో పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి ఎన్నికలోనూ మనమే గెలవాలి, అదే మన గోల్ అని చెప్పారు. “ప్రజల్లోకి వెళదాం. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయి. అహంకారం వద్దు. అహంకారం చూపిన వారికి 151 కాస్తా 11 అవడం చూశాం. ప్రజలకు సేవ చేయడం మన ధ్యేయం. మనం అనుకున్నది సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు ముఖ్యం. ఒకే ప్రభుత్వం ఉండటం వల్లే గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ మన బలం. మనకు నమో ఉన్నారు. నమో అంటే నాయుడు-మోదీ. వీరిద్దరితో కలిసి పవనన్న కాంబోతో పోలవరం, విశాఖ రైల్వే జోన్, విశాఖ ఉక్కు, అమరావతి, కర్నూల్ హైకోర్టు బెంచ్ సాధించాం“ అని లోకేష్ పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి

**- మంత్రాలయంలో ఘనంగా డిజిటల్ మహానాడు**

**--జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన శ్రీనివాస్ రెడ్డి**



**మంత్రాలయం మే 27 :** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో వాసవి కల్యాణ మండపం లో టీడీపీ డిజిటల్ మహానాడు కార్యక్రమం టిడిపి మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్ స్వామి, క్లస్టర్ ఇన్చార్జ్ యల్లారెడ్డి అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అదేశాల మేరకు ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా టిడిపి జెండా ఆవిష్కరణ చేసి టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాధవరం అమర్నాథ్ రెడ్డి, క్రిష్ణా మోహన్ రెడ్డి,విజయరామిరెడ్డి, నర్సారెడ్డి,వట్టేప్ప నరసింహులు,వగరూరు అబ్దుల్ సాబ్,లక్ష్మారి రామయ్య,మాలపల్లి భీమన్న ఆచారి,సుగూరు ఈరన్న, సుజ్ఞాన్నాం , యస్ సి సెల్ నాయకులు యోబు,రవి, భీమన్న, హనుమంతు,సాయి, బసవరాజు పాల్గొన్నారు.



# ముస్లిం సోదరులకు సీఎం చంద్రబాబు బక్రీద్ శుభాకాంక్షలు

ముస్లిం సోదరులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు ఎమన్నారంటే.. ‘ త్యాగం, ప్రేమ, సోదరభావ సందేశాన్ని చాటే ఈ పవిత్ర బక్రీదు పర్వదినం మీ జీవితంలో ఆనందం, శాంతి, ఆరోగ్యం నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మీరు మీ కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో బక్రీదు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. అల్లాహ్ ఆజ్ఞ మేరకు ప్రవక్త ఇబ్రహీం తన కుమారుడిని త్యాగం చేయడానికి సిద్ధమైన సంఘటనను స్మరించుకుంటూ ఈ ప్రత్యేక దినాన్ని జరుపుకోవడం ఆచారం. చివరికి అల్లాహ్ వారి భక్తిని పరీక్షించి ఆశీర్వదించాడనే విశ్వాసం ఉంది.త్యాగ గుణాన్ని ప్రపంచానికి తెలియచెప్పిన ఈ విశిష్ట దినం నాడు అల్లాహ్ కరుణ మీ పైనా, మీ కుటుంబం పైనా ఉంటుందని ఆశిస్తున్నాను’ అని సీఎం చంద్రబాబు తెలిపారు.

## జగన్ పాలనలో బీసీల ఊచకోత.. మహానాడులో మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్

టీడీపీ మహానాడు వేదికగా మంత్రి కొల్లు రవీంద్ర గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ పాలనలో రాష్ట్రంలో బీసీల ఊచకోత జరిగిందని ఆరోపణలు చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గత ఐదేళ్ల పాలనలో ప్రశ్నించిన వారిపై కేసులు, నిలదీసిన వారిపై దాడులతో కుట్రపూరిత రాజకీయాలు చేశారని ధ్వజమెత్తారు.తోట చంద్రయ్య అనే టీడీపీ కార్యకర్తను నడిరోడ్డుపై కిరాతకంగా హత్య చేశారని, అమర్నాథ్ గౌడ్‌ను పెట్రోల్ పోసి నిప్పంటించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ బడుగు, బలహీన వర్గాల పక్షపాతి అని రవీంద్ర స్పష్టం చేశారు. ఎన్టీఆర్ పార్టీని స్థాపించిన తర్వాతే బీసీలకు నిజమైన స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 34 శాతానికి పెంచిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. బడుగు వర్గాల కోసం 90 శాతం సబ్సిడీతో ‘ఆదరణ‘ పథకం ద్వారా ఆధునిక పనిముట్లు అందించామని తెలిపారు.యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు, టీడీపీ అధికారంలోకి రాగానే నారా లోకేష్ బీసీలకు రక్షణ చట్టం తీసుకొచ్చి మాట నిలబెట్టుకున్నారని కొనియాడారు. మహానాడు కేవలం రాజకీయ వేదిక కాదని, తెలుగు జాతి భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే ప్రణాళిక అని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. టీడీపీకి, పేదలకు ఉన్నది పేగుబంధం: మహానాడులో కాలవ శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ అంటేనే పేదల పార్టీ అని, తల్లికి, బిడ్డకు ఉండే పేగుబంధం కంటే పేదలకు, టీడీపీకి మధ్య ఉన్న బంధం బలమైనదని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. మహానాడు-2026 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన ప్రసంగించారు. టీడీపీ ఎల్లప్పుడూ పేదల పక్షపాతి అని, ‘పేదల సేవలో’ కార్యక్రమం ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు.



# ప్రకృతి వ్యవసాయ విస్తరణకు రైతులు ముందుకు రావాలి





**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**పీఎండీఎస్ విధానంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి**

**రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి**

**భూసారం పరిరక్షించాలని రైతులకు కలెక్టర్ పిలుపు**

**నంద్యాల బ్యూరో, మే 27(నంది పత్రిక):–** రసాయన ఎరువుల అధిక వినియోగంతో భూసారం క్షీణిస్తున్న నేపథ్యంలో రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ఆచరించి భూమి ఆరోగ్యాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. బుధవారం దొర్నిపాడు మండలం గుండుపాపల గ్రామంలో ఏపీసీఎన్ఎఫ్/రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక "షణ్ముఖ గోఆధారిత ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం" (బిఆర్సి) ను సందర్శించిన కలెక్టర్, ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన జీవామృతాలు, కషాయాలు, బయో ఇన్‌పుట్స్ తయారీ విధానాలను పరిశీలించి నిర్వాహకుడు మహేశ్వర్ రెడ్డిని అభినందించారు. జిల్లాలో ప్రస్తుతం సుమారు 48,500 హెక్టార్లలో 85 వేల మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని, మొత్తం 3.5 లక్షల మంది రైతుల్లో మరింత మంది

ఈ విధానాన్ని అవలంబించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్యరంగాల ద్వారా జిల్లా జీడీపీలో సుమారు 42 శాతం ఆదాయం వస్తోందని పేర్కొన్నారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూమి నిస్సారమవుతోందని ఆందోళన వ్యక్తం చేసిన కలెక్టర్, ముఖ్యంగా డీఏపీ వినియోగంలో నంద్యాల జిల్లా దేశంలోనే అగ్రస్థానంలో ఉండటం ఆందోళనకరమన్నారు. పంట మార్పిడి విధానాన్ని పాటించకపోవడం, ఒకే రకమైన పంటల సాగు, ఖరీఫ్ అనంతరం భూములను ఖాళీగా ఉంచడం వంటి కారణాల వల్ల కూడా భూసారం దెబ్బతింటోందన్నారు. పీఎండీఎస్ (ప్రే –మొన్సూన్ డ్రై సౌయింగ్ ) విధానం ద్వారా భూమిని 365 రోజులు పచ్చదనంతో కప్పి ఉంచడంతో పాటు నేలలో సూక్ష్మజీవుల పెరుగుదల, తేమ నిల్వ సామర్థ్యం మెరుగుపడుతాయని కలెక్టర్ వివరించారు. ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే ప్రభుత్వం 34 రకాల విత్తనాలతో కూడిన పీఎండీఎస్ కిట్లను అందిస్తున్నదని తెలిపారు. ఈ కిట్లలో ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, పశువులకు ఉపయోగపడే పచ్చిమేత విత్తనాలు ఉన్నాయని చెప్పారు. జిల్లాలో ప్రస్తుతం రోజుకు సుమారు 11 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతోందని, పీఎండీఎస్ ద్వారా పచ్చిమేత లభ్యత పెరిగితే దీనిని 16 నుంచి 17 లక్షల లీటర్ల వరకు పెంచే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. అనంతరం రైతులకు పీఎండీఎస్ కిట్లను పంపిణీ చేసిన కలెక్టర్, ముక్కామల అపర్ణమ్మకు చెందిన పొలంలో నిర్వహించిన విత్తన గుళికల (సీడ్ పెల్లెటైజేషన్) తయారీ ప్రదర్శనను పరిశీలించారు. జీవామృతం, ఘన జీవామృతంతో విత్తనాలను శుద్ధి చేసి గుళికల రూపంలో తయారు చేసే విధానాన్ని రైతులకు వివరించారు. ఈ పద్ధతి ద్వారా విత్తనాల మొలక శాతం పెరగడంతో పాటు ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. తదుపరి అదే పొలంలో పీఎండీఎస్ విత్తనాల వెదజల్లే కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. రైతులు పెద్దఎత్తున ప్రకృతి వ్యవసాయం, పీఎండీఎస్ విధానాలను అమలు చేసి భూమిని సజీవంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వ్యవసాయ సంచాలకులు గంగాధర్,

జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు, వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఎఫ్ఎమ్‌టిలు, ఐసీఆర్పిలు, రైతులు పాల్గొన్నారు.

# మే 30 వరకు బేతంచెర్ల టౌన్ లో జనగణన నమోదు.



**బేతంచెర్ల మే 27 ( నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణము నందు మే నెల 30 వ తేదీ వరకు మొదటి దశ, జనగణన నమోదు కార్యక్రమం జరుగునని, బేతంచెర్ల నగర పంచాయితీ కమీషనర్ డి. హరిప్రసాద్ బుధవారం తెలిపారు. పట్టణ పరిధిలో జరుగుతున్న జన గణన కార్య క్రమాన్ని, ఈ నెల (మే) 30 వ తేది లోగా, పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కుటుంబం నుండి సమగ్ర వివరాలను సేకరించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. జన గణన ద్వారా దేశ అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు ఉపయోగ పడుతుందన్నారు. తమ సిబ్బంది ఇంకా జన గణన పూర్తి చేయక పోతే,టోల్ ఫ్రీ నెంబర్ 1355 కు సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని,లేకపోతే అధికారుల దృష్టికి తీసుకు రావలెనని తెలియజేశారు.

# విలేకరిపై దౌర్జన్యం అప్రజాస్వామికం

**చిన్న పత్రికల సంక్షేమ సంఘం ఓబుళంపల్లి రామక్రిష్ణ**



**అనంతపురం,బ్యూరో చీఫ్ మే 27 నంది పత్రిక :** ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలుగులోకి తెచ్చినందుకు 'మనస్సాక్షి' దినపత్రిక విలేకరిపై కొందరు బహిరంగంగా దౌర్జన్యానికి తెగబడటం అత్యంత హేయమైన చర్య అని చిన్న పత్రికల సంక్షేమ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు ఓబుళంపల్లి రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రామక్రిష్ణ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో నాల్గవ స్థంభమైన పత్రికా రంగానికి చెందిన విలేకరులపై ఇలాంటి దాడులు చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. ఉడేగోళం గ్రామంలో జరిగిన అక్రమాలపై వార్తలు రాస్తే, వాటిపై విచారణ జరిపించాల్సింది పోయి, విలేకరిని భయభ్రాంతులకు గురిచేసేలా చుట్టుముట్టి బెదిరింపులకు పాల్పడటం వారి అవినీతికి నిదర్శనమన్నారు.బాధిత విలేకరి పోలీసులకు సమాచారం అందించినా సకాలంలో స్పందించకపోవడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. విలేకరిపై దౌర్జన్యానికి దిగిన వారిపై తక్షణమే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, విలేకరుల రక్షణకు ప్రభుత్వం పూర్తి భరోసా కల్పించాలని ఓబుళంపల్లి రామకృష్ణ డిమాండ్ చేశారు మీడియాపై జరుగుతున్న ఇటువంటి దాడులను అదుపు చేయడంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతోందని ఆయన విమర్శించారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. వారిపై అక్రమ కేసులు, వేధింపులు జరిగిన వేళ, ఇదే మీడియా అండగా నిలబడి వారిని కాపాడిందనే నిజాన్ని నేటి కూటమి నాయకులు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. నాడు కాపాడిన మీడియాపైనే నేడు అధికార మదంతో దాడులకు తెగబడటం అప్రజాస్వామికమన్నారు. పాత్రికేయులకు చిన్న పత్రికల సంక్షేమ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఓబుళంపల్లి రామక్రిష్ణ స్పష్టం చేశారు.

# మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్





**ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్‌కు ప్రోత్సాహం**

**రైతు సమూహాలకు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు**

0తతంతంత

**దొర్నిపాడు/నంద్యాల బ్యూరో, మే 27(నంది పత్రిక):–** నంద్యాల జిల్లా దొర్నిపాడు మండలం ఉమాపతి నగరానికి చెందిన రైతు గడ్డిపాటి రాజశేఖర్ ఆధ్వర్యంలో "సృష్టి రైతు సమూహం" ద్వారా ఏర్పాటు చేసిన మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సందర్శించి అక్కడ జరుగుతున్న ప్రాసెసింగ్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధి రాజశేఖర్ కలెక్టర్‌కు వివరాలు తెలియజేస్తూ, రైతులకు విత్తనాలు అందజేసి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన మిల్లెట్స్‌ను తిరిగి కొనుగోలు చేసి ప్రాసెసింగ్ చేస్తున్నట్లు తెలిపారు. కొర్రలు, సామలు, ఊదలు, అరికెలు, అండుకొర్రలు, వరిగలు వంటి చిరుధాన్యాలను బియ్యంగా మార్చడంతో పాటు సజ్జలు, రాగులు, జొన్నలను శుభ్రపరిచి ప్యాకింగ్ చేసి వినియోగదారులకు అందిస్తున్నట్లు కలెక్టర్ కు నివేదించారు. రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా రైతులకు మార్కెట్ సౌకర్యం కల్పించడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. యూనిట్‌ను సందర్శించిన కలెక్టర్ రాజకుమారి స్వయంగా మిషన్ ప్రారంభించి ముడి సరుకు నుంచి బియ్యం, నూకలు ఎలా తయారవుతున్నాయో ప్రాసెస్‌ను పరిశీలించారు. అక్కడ తయారు చేసిన మిల్లెట్ స్నాక్స్‌ను రుచి చూసి వాటి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు రవ్వ తయారీ మిషన్ మరియు సార్టెక్స్ మిషన్ కొనుగోలుకు ఆర్థిక సహాయం లేదా సబ్సిడీ మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్, రూ.50 లక్షల వరకు ప్రాజెక్టులకు అవకాశాలు ఉన్నాయని, సంబంధిత వివరాలను సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు సంబంధించి యూనిట్ జీఎస్టీ, ఫుడ్ లైసెన్స్, ఉద్యమ్ ఆధార్, అవసరమైన యంత్రాల అంచనా వ్యయ వివరాలతో కూడిన దరఖాస్తును సమర్పించాలని కలెక్టర్ సూచించారు. మిషనరీ కొనుగోలుకు సుమారు రూ.26 లక్షలు అవసరమవుతాయని, ప్రస్తుతం ముడి సరుకు కొనుగోలుకు వర్కింగ్ క్యాపిటల్ కొరత ప్రధాన సమస్యగా ఉందని సంఘ ప్రతినిధి సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులకు విలువ ఆధారిత ప్రాసెసింగ్ యూనిట్లు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. రైతు సమూహాల అభివృద్ధికి ప్రభుత్వం అందించే అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.

# స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రహరీ గోడ ఎత్తు పెంచండి.

**మార్కెట్ ను పరిశుభ్రంగా ఉంచండి.**

**కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి.**



**తిరుపతి బ్యూరోచీఫ్ మే 27నంది పత్రిక** నగరపాలక సంస్థ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లోకి అపరిచితులు ప్రవేశించకుండా ఉండేలా ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని, ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ ను పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి అధికారులకు, నిర్వాహకులను ఆదేశించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా నగరంలోని ఇందిరాప్రియదర్శిని కూరగాయల మార్కెట్ లో పారిశుద్య పనులు చెప్పట్టారు. అలాగే తుడా మైదానం వద్ద ఉన్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను పరిశీలించారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ లోకి అపరిచితుల ప్రవేశించకుండా చుట్టూ కాంపౌండ్ వాల్ పెంచాలని కమిషనర్ సూచించారు. అలాగే 24 గంటలు సెక్యూరిటీ ఉండేలా చూడాలని తెలిపారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ ముందర ఇష్టానుసారం వాహనాలు పార్కింగ్ చేయడం వలన అపరిశుభ్రత ఏర్పడుతోందని, అక్కడ నో పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాంప్లెక్స్ లో వర్షపు నీరు కారకుండా పరిష్కరించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇందిరాప్రియదర్శిని కూరగాయల మార్కెట్ ను శుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చూడాలని తెలిపారు. పారిశుధ్యం పై ప్రతి దుకాణదారుడికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, డి.ఈ.రాజు, శానిటేషన్ సూపర్వైజర్ సుమతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీశైలం దేవస్థానంలో చెంచుగిరిజనులకు ఉచిత స్పర్శదర్శనం





**శ్రీశైలం మే 27(నంది పత్రిక)** ప్రతీ నెలలోనూ ఒకరోజున చెంచుగిరిజనులకు ప్రత్యేకంగా ఉచిత స్పర్శదర్శనం కల్పించాలని నిర్ణయించడం జరిగింది. గత డిసెంబరు నెలలో (30.12.2025) ముక్కోటి ఏకాదశి రోజున ఈ కార్యక్రమం ప్రారంభించబడింది. ప్రతీ నెలలో కూడా చివరి బుధవారం రోజున చెంచు గిరిజన భక్తులకు ఈ ఉచిత స్పర్శదర్శనాన్ని కల్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా (27.05.2026) చెంచు భక్తులకు శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం ఉచితంగా దర్శించుకున్నారు. చెంచు గిరిజనులు ఈ రోజు స్వామివార్ల స్పర్శదర్శనం, అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. స్థానిక చెంచుగూడెములతో పాటు పల్నాడు జిల్లా, మార్కాపురం జిల్లాల నుంచి కూడా చెంచు భక్తులు ఈ రోజు స్పర్శదర్శనాన్ని చేసుకోవడం జరిగింది. దర్శనానంతరం చెంచు భక్తులందరికీ దేవస్థాన అన్నపూర్ణా ప్రసాదవితరణ భవనంలో అన్నప్రసాదాలు ఏర్పాటు చేయబడ్డాయి.

ఈ రోజు ఉదయం చెంచుగిరిజన భక్తులు సంప్రదాయబద్ధంగా తప్పెట వాయిద్యాలతో, చెంచు నృత్యాలతో దర్శనానికి విచ్చేశారు.

ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద సిబ్బంది ఆహ్వానం పలికారు. శ్రీస్వామివారి ఉచిత స్పర్శదర్శనానికి చెంచుగిరిజన భక్తులను ఎంపిక చేయడంలో స్థానిక ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి వారి సహకారాన్ని తీసుకోవడం జరిగింది.

## ఎన్టీఆర్ నాటిన మొక్కను చంద్రబాబు మహావృక్షంలా చేశారు: నక్కా ఆనందబాబు

మహానాడు వేదికగా టీడీపీ నేత, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఎస్సీ సంక్షేమంపై మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. నాడు స్వర్గీయ ఎన్టీఆర్ నాటిన 'టీడీపీ' అనే మొక్కను, నేడు చంద్రబాబు ఒక మహావృక్షంగా తీర్చిదిద్దారని ఆయన కొనియాడారు. "పేదవాడికి కూడు, గుడ్డ, నీడ" అనే లక్ష్యంతో స్థాపించబడిన తెలుగుదేశం పార్టీ, సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తున్న ఏకైక రాజకీయ పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు దళితులకు కీలక పదవులు కట్టబెట్టి, వారిని ఉన్నత స్థానాల్లో నిలబెట్టారని ఆనందబాబు గుర్తుచేశారు. దళితులలోని 59 కులాలకు న్యాయం చేసేందుకు వర్గీకరణకు మద్దతు ఇవ్వడంతో పాటు, వారి స్థితిగతుల మెరుగుదలకు జస్టిస్ పున్నయ్య కమిటీని ఏర్పాటు చేసి, సూచనలను అమలు చేసింది టీడీపీ ప్రభుత్వమేనని వివరించారు. రాష్ట్రంలో తొలిసారిగా ఎస్సీ కమిషన్‌ను ఏర్పాటు చేసి, దళితుల హక్కుల పరిరక్షణకు చంద్రబాబు బాటలు వేశారని తెలిపారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు దళిత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య, విదేశీ విద్య అవకాశాలు కల్పించామని, దళితవాడల్లో సీసీ రోడ్లతో మౌలిక వసతులు మెరుగుపరిచామని చెప్పారు. ఇదే సమయంలో, జగన్‌మోహన్ రెడ్డి పాలనలో దళితులపై దమనకాండ కొనసాగిందని ఆయన తీవ్రంగా ఆరోపించారు.

# మహానాడుకు తరలివచ్చిన కార్యకర్తలు





**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 27:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధిష్టానం పిలుపుమేరకు బండి ఆత్మకూరు మండలంలో బుధవారం మహానాడు సంబరాలను నిర్వహించారు. మండలంలోని ఇరువురు క్లస్టర్లు భోజనం మల్లేశ్వర్ రెడ్డి, కంచర్ల లింగారెడ్డి ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమాలను చేపట్టారు. బండి ఆత్మకూరులో ఉదయమే పార్టీ జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్నపల్లి గ్రామంలో కీర్తిశేషులు మాజీ మంత్రి బుడ్డా వెంగల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. బండి ఆత్మకూరు క్లస్టర్ పరిధిలో ఉన్న నారాయణపురం,చిన్నదేవలాపురం భోజనం పెద్దదేవలాపురం, సంత జూటూరు, పరమటూరు, పెద్దదేవలాపురం, లింగాపురం,గాలి చెన్నయ్యపాలెం గ్రామాల నుండి కార్యకర్తలు తరలివచ్చారు. మరో క్లస్టర్ పరిధిలో ఉన్న కాకనూరు, ఏ కోడూరు బి కోడూరు ఈర్నపాడు, కడమల కాలువ వెంగళ్రెడ్డిపేట తదితర గ్రామాల నుండి కార్యకర్తలు మహానాడు కార్యక్రమాలకు తరలివచ్చారు. మహానాడు కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలందరూ, ఒకరికి నొకరు కరచాలనాలు చేసుకుంటూ, ఆనందంతో ఆలింగనాలు చేసుకుంటూ సంతోష వాతావరణంలో గడిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి ప్రత్యక్షంగా ప్రసారమైన కార్యక్రమాలను కార్యకర్తలు అందరూ వీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పాటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పలువురు మంత్రుల ప్రసంగాలను కూడా కార్యకర్తలు వీక్షించారు. పార్టీ ద్వారా గుర్తింపు పొందిన కార్డులతో పాటు, పార్టీ కండువాలను కార్యకర్తలు మెడలో వేసుకొని పచ్చదనాన్ని తలపింప చేశారు. మహానాడు కార్యక్రమాలకు తరలివచ్చిన కార్యకర్తలకు ఉదయం టిఫిన్ లతోపాటు మధ్యాహ్నం భోజన సౌకర్యాలు కూడా కల్పించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావవించి నప్పటినుండి మునుపెన్నడూ నిర్వహించని రీతిలో క్లస్టర్ల ఆధ్వర్యంలో తొలిసారి పార్టీ మహానాడు కార్యక్రమాలను నిర్వహించింది. కార్యక్రమానికి ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, యూనిట్ ఇన్చార్జీలు, బూత్ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు. శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కార్యకర్తలు చర్చించుకున్నారు. ప్రతి గ్రామానికి ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు గాను పెద్ద ఎత్తున నిధులు కేటాయించారు. బుడ్డా రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు న్యాయం జరిగిందని, పార్టీ ఎదుగుదలకు కార్యకర్తలే పునాది అన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, కార్యకర్తలు బాగుపడాలన్న ఉద్దేశంతో వారి అభివృద్ధికి ఎమ్మెల్యే దోహదపడ్డారని కార్యకర్తలు సంబరపడ్డారు. గురువారం నాడు కూడా జరిగే మహానాడు కార్యక్రమానికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హాజరవుతారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.





## ఎన్టీఆర్ అక్షరాలలో 20 చిత్రాలు.
## కారణజన్మునికి చిత్రాంజలి






**నంద్యాల ప్రతినిధి. మే 27 . (నంది పత్రిక ):**నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని ఒక వినూత్నం గా ఎన్టీఆర్ 20 చిన్న బొమ్మలు వేశారు.కేవలం 8 అంగుళాల పొడవు,14 అంగుళాల వెడల్పు గల డ్రాయింగ్ చార్ట్ మీద ఎన్ టి ఆర్ పేరును వ్రాసి ఆ మూడు అక్షరాలలో ఎన్టీఆర్ చిత్రాలను వివిధ పాత్రల రూపాలతో వేశారు. ఈ చిత్రాలను మైక్రో పెన్ను తో, మైక్రో బ్రష్ లతో వాటర్ కలర్ పెయింటింగ్స్ ద్వారా వేశారు. ఈ చిత్రాన్ని 4 గంటల సమయం లో వేశారని అన్నారు . ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ని మన తెలుగు వారందరూ ఎన్టీఆర్ అని, అన్న అని ఆప్యాయంగా పిలుచుకొంటారు.ఎన్ అంటే నందమూరి టి అంటే తారక ఆర్ అంటే రామారావు. ఎన్టీఆర్ పేరు అంటే ఒక ప్రభంజనం, ఒక సంచలనం. అందుకే ఆ పేరు లోనే ఎన్టీఆర్ ని బాల్యం లో, సినీ పరిశ్రమలో యవ్వనంలో ఎలా వున్నారో చూపించాను. అలాగే సాంఘిక పాత్రలో కొన్ని, జానపద పాత్రలో కొన్ని, బ్రహ్మ నాయుడు గా, శ్రీకృష్ణ దేవరాయలు గా, అక్బర్ గా, పోతులూరి వీర బ్రహం గా, అలాగే పౌరణిక పాత్రలో శివునిగా, భీషముడిగా , భీముడిగా, శ్రీకృష్ణుడిగా, రావణుడిగా, దుర్యో ధనుడిగా, కర్ణుడి గా, వెంకటేశ్వర స్వామిగా, వేసాను. రాజకీయలలో వున్నప్పుడు ఎలా వున్నారో చూపించాను.ఇలా ఎన్టీఆర్ 20 చిత్రాలను వివిధ రూపాలతో వేసాను.సినిమా రంగంలో అన్ని రకాల పాత్రలలో నటించి ఆయా పాత్రలకు జీవం పోశారు. పౌరణిక పాత్రలలో ప్రపంచంలో ఏ నటుడు చేయని పాత్రలు ఎన్టీఆర్ చేశారు. అందుకే ఆయనను విశ్వ విఖ్యాత నట సార్వ భౌముడు అని అంటారు. అటు సినీ పరిశ్రమ లో, ఇటు రాజకీయలలో ప్రజల నుండి సుస్థిర స్థానం సంపాదించు కున్నారు. ముఖ్యమంత్రి గా వున్నప్పుడు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి మంచి పాలన అందించారు.విశ్వం వున్నంతవరకు తెలుగు ప్రజలు ఎన్టీఆర్ ని మరచిపోరు.తెలుగు ప్రజల హృదయాలలో శాశ్వతంగా వుంటారు.ఎన్టీఆర్ మీద అభిమానం తో ఆయన జయంతులకు, వర్ధంతులకు ఆయన చిత్రాలను వినూత్న సైలి లో వేసి చిత్ర నివాళులు అర్పిస్తూ వుంటాను.

## బండి ఆత్మకూరులో స్వచ్ఛ పథం



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 27:** బండి ఆత్మకూరులో బుధవారం స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని చేపట్టారు. బండి ఆత్మకూరు బస్టాండులో ప్రధాన రహదారులు రోడ్డుకిరు పక్కల పరిశుభ్రత పనులను చేపట్టారు. రోడ్ల పక్కన ఉన్న చెత్తాచెదారాన్ని హరిత రాయబారుల తో ఎత్తించి వేసే పనులకు పూనుకున్నారు. పరిశుభ్రత పనులను ఎంపీడీవో గాయత్రి, డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అక్బర్ తో పాటు, హరిత రాయబారులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి





**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ -2026 పై తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మరియు చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన**

**ఓటర్ల నమోదు పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి, బ్యూరో చీఫ్ మే 27నంది పత్రిక** ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 ( సర్ -2026) కార్యక్రమాన్ని పారదర్శకంగా, కచ్చితత్వంతో మరియు సమర్థవంతంగా నిర్వహించాలనిఓటర్ల నమోదు పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉపాధ్యాయ నగర్, చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో మంగళం తదితర ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం అమలును పరిశీలించారు. ఫీల్డ్ స్థాయిలో జరుగుతున్న ఇంటింటి సర్వే విధానాన్ని పరిశీలిస్తూ, నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బూత్ లెవల్ ఆఫీసర్లు ఈఆర్వోలు, సూపర్వైజర్లతో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు. ఇంటింటి సర్వేను క్షుణ్ణంగా నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో నమోదు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారు, డూప్లికేట్ నమోదులను గుర్తించి ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం తొలగించాలని సూచించారు.ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి తప్పులు లేకుండా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఓటర్ల జాబితా ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమని, అందువల్ల ప్రతి వివరాన్ని ఖచ్చితత్వంతో నమోదు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ఫీల్డ్ స్థాయిలో బి ఎల్ ఓ లు , సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత గడువులోపు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కొత్తగా అర్హత పొందిన యువ ఓటర్ల నమోదు పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ శారదాదేవి, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్,మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తిరుపతి తహసీల్దార్ సురేష్ బాబు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి, సూపర్వైజర్లు, బి ఎల్ ఓ లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హౌసింగ్ లే ఔట్ లో రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తా

**ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**



**మంత్రాలయం నంది న్యూస్ :** మండల పరిధిలోని మాధవరం గ్రామ శివారులో ఉన్న హౌసింగ్ లే ఔట్ లో రోడ్డు వేయించేందుకు కృషి చేస్తానని కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. బుధవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని గ్రామంలోని హౌసింగ్ లే ఔట్ ను కలెక్టర్ పరిశీలించారు.అనంతరం హౌసింగ్ లే ఔట్ లో ఉన్న లబ్ధిదారులు సుగుణ, ఈరన్న, జమ్మయ్య లతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులను ఆరా తీశారు.. కరెంట్, నీటి సౌకర్యం ఉన్నాయని రోడ్డు సమస్య ఉందని రోడ్డు వేయించాలని లబ్దిదారులు కలెక్టర్ దృష్టికి వారు తీసుకువెళ్లారు.రోడ్డు వేయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. హౌసింగ్ లే ఔట్ లలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హౌసింగ్ పీడీని ఆదేశించారు.. లబ్ధిదారులను మోటివేట్ చేసి ఇళ్లను త్వరగా నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలన్నారు. అవసరమైన చోట రుణాలు ఇప్పించాలని, దశలవారీగా పర్యవేక్షిస్తూ ఇళ్లు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ పిడి చిరంజీవి, డ్వామా పిడి నరసింహా రెడ్డి, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, మంత్రాలయం తహసిల్దార్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు..



## జనగణనలో ఎన్యూమరేటర్లకు మీ వివరాలు ఇచ్చి సహకరించండి.

**కాల్ సెంటర్ నెంబర్ 9000822909.**

**కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి.**

**తిరుపతి బ్యూరో చీఫ్ మే 27నంది పత్రిక** జనన గణన 2026 లో భాగంగా మీఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు మీ వివరాలు ఇచ్చి సహకరించాలని, ఏవైనా సందేహాలు ఉన్నచో కాల్ సెంటర్ నెంబర్ 9000822909 ను సంప్రదించాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనన గణన 2026 కార్యక్రమం ఈ నెల 30 వ తేదీకి ముగుస్తుందని తెలిపారు. జనన గణనలో భాగంగా మీ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు మీ వివరాలను ఇచ్చి సహకరించాలని తెలిపారు. చాలా మంది వివరాలు ఇచ్చేందుకు నిరాకరిస్తునట్లు తెలిసిందని, మీరందరూ ఎటువంటి భయం లేకుండా మా ఎన్యూమరేటర్లకు వివరాలు ఇవ్వవచ్చని తెలిపారు. తిరుపతి నుండి బయట ఊర్లకు వెళ్లిన వారు ఈ నెల 28 వ తేదీ లోపు వచ్చి ఎన్యూమరేటర్లకు వివరాలు ఇవ్వాలని కోరారు. ఈ నెల 30 వ తేదీ లోపు జనన గణన పూర్తి అవుతుంది. మీ ఇంటికి జనగణన సిబ్బంది రాకపోయినచో లేదా జనగణన ప్రక్రియలో మీ ఇంటి వివరాలు నమోదు చేయబడనట్లయితే, కాల్ సెంటర్ ఫోన్ నంబర్ 9000822909 ను కార్యాలయ పని వేళల్లో సంప్రదించి ఫిర్యాదు చేయవలసిందిగా ఆ ప్రకటనలో తెలిపారు. కాబట్టి ప్రజలందరూ మీ వివరాలను ఎన్యూమరేటర్లకు ఇచ్చి సహకరించాలని ప్రజలను కోరారు.



# గత 44 ఏళ్లుగా నిరంతరాయంగా మహానాడుకు హాజరవుతున్నా: మంత్రి ఎన్ఎండి. ఫరూక్






**పార్టీ ఆవిర్భావం నుండి మహానాడుకు హాజరుకావడం మర్చిపోలేని అనుభూతి**

**ఎన్టీఆర్ ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త పునరంకితం కావాలి**

**నంద్యాలలో పండుగలా మహానాడు 2026 వేడుకలు**

**మంత్రి ఫరూక్ ఆధ్వర్యంలో 10 క్లస్టర్లలో ఘనంగా మహానాడు 2026 ఉత్సవాలు**

**నంద్యాల సిటీ బ్యూరో మే 27 ( నంది పత్రిక )** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి జయంతిని పురస్కరించుకుని నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి మహానాడు 2026 వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారి నేతృత్వంలో నియోజకవర్గంలోని 10 క్లస్టర్లలో ఈ ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి ముందస్తు ప్రణాళికలు, దిశా నిర్దేశం ప్రకారం... సాంకేతికతను జోడించి డిజిటల్ పద్ధతిలో, క్లస్టర్ల వారీగా కార్యకర్తలను భాగస్వామ్యం చేస్తూ ఈ మహానాడును ఒక సరికొత్త పండుగలా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నంద్యాల 2 వ క్లస్టర్ చాబోలు , 3 వ క్లస్టర్ ఎన్టీఆర్ షాదీ ఖానా, 6 వ క్లస్టర్ రైతు నగరం, 9 వ క్లస్టర్ నందమూరి నగర్ నందు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు స్వయంగా వెళ్లి పరిశీలించి అక్కడ జరుగుతున్న మహానాడు 2026 సభలలో పాల్గొనడం జరిగింది

**44 ఏళ్లుగా మహానాడుకు హాజరవుతున్నా : మంత్రి ఎన్ఎండి ఫరూక్** ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఈరోజు ఇంతటి ఉన్నత స్థానంలో ఉందంటే దానికి కారణం లక్షలాది మంది కార్యకర్తల త్యాగాలు, వారి అకుంఠిత దీక్షే . ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీ జెండాను గుండెలకు హత్తుకున్న కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తెలుగువారందరికీ మహానాడు అనేది కేవలం ఒక రాజకీయ వేదిక కాదు, అదొక పండుగ వాతావరణం అన్నారు . గత 44 ఏళ్లుగా ఈ పండుగలో భాగస్వామ్యం కావడం నా పూర్వజన్మ సుకృతం. నాడు ఎన్టీఆర్ గారి నాయకత్వం నుండి, నేడు నారా చంద్రబాబు నాయుడు గారి సమర్థవంతమైన నాయకత్వం వరకు పార్టీ ప్రయాణాన్ని అత్యంత దగ్గరగా చూడటం నా అదృష్టం అన్నారు . స్వర్గీయ ఎన్టీఆర్ గారు సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో పార్టీని స్థాపించారని . ఆ ఆశయాలకు అనుగుణంగానే ప్రస్తుత చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పేదరికం లేని సమాజ స్థాపన కోసం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు . ప్రతి కార్యకర్త ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు

**బడుగు, బలహీన వర్గాల అండ – టీడీపీ : అబ్జర్వర్ నారాయణ స్వామి** మహానాడు ఉత్సవాల్లో పాల్గొన్న నంద్యాల నియోజకవర్గ అబ్జర్వర్ నారాయణ స్వామి మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్ గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు, అది బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పుట్టిన ప్రజా ఉద్యమం. నాటి సమాజంలో వెనుకబడిన వర్గాలకు రాజకీయ గుర్తింపు తెచ్చిన ఘనత ఎన్టీఆర్ గారికే దక్కుతుందని . ముఖ్యంగా మహిళలకు ఆస్తి హక్కు కల్పించడంతో పాటు, రాజకీయాల్లో వారికి సముచిత ప్రాధాన్యత కల్పించింది తెలుగుదేశం పార్టీనే“ అని ఆయన స్పష్టం చేశారు.

**సైనికుల్లా కదులుతున్న టిడిపి శ్రేణులు : ఎన్ఎండి ఫిరోజ్**

ఈ సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఆనాటి ఎన్టీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దూసుకుపోగా.. వైఎస్ఆర్సిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి అన్నదే పూర్తిగా శూన్యమైందని మండిపడ్డారు. అలాంటి పరిస్థితులలో 2024 లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి అఖండ మెజారిటీతో గెలిపించారని అప్పటినుంచి ప్రజల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాబోయే మున్సిపల్, పంచాయతీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు ఈ వేడుకల్లో మాజీ రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , జిల్లెల్ల శ్రీరాములు, మిద్దె ఉసేని, చాబోలు ఇలియాస్, కామిని మల్లికార్జున, మునియార్ ఖలీల్, గోవింద నాయుడు, వాకా శివశంకర్ యాదవ్, షేక్ మొహమ్మద్ రఫీ (మున్నా), జేపీ, బ్యాంకు తిమ్మయ్య, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య నాయకులు, ఇన్చార్జులు, క్లస్టర్లు ,బూతు, యూనిట్ ఇంచార్జిలు, పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# చైర్మన్ గడుపూటి నారాయణస్వామిని అభినందించిన డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్



**నంద్యాల ప్రతినిధి. మే 27 . (నంది పత్రిక ):**నంద్యాల నియోజకవర్గ అబ్సర్వర్ గా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ గడుపూటి నారాయణస్వామిని డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ కమిటీ తరఫున మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువ పూలమాల తో సన్మానం చేసి, కేక్ కటింగ్ చేసి, గడుపూటి నారాయణ స్వామి దివ్యాంగుల సంక్షేమానికి చేస్తున్న కృషిని గుర్తించి కూటమి ప్రభుత్వం నంద్యాల జిల్లా నంద్యాల నియోజకవర్గ పరిశీలునిగా నియమించినందుకు డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ కమిటీ తరఫున అధ్యక్షులు డీపీ. మస్తాన్ వలి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగవ వార్డు టిడిపి మహిళా నాయకురాలు వహీదా,యువ నాయకులు ఖాదర్ బాషా, డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎల్లయ్య, సభ్యులు మనన్, ఖాదర్ బాషా, డిజేబుల్డ్ ఎంప్లాయిస్ నాయకులు మురహరి రావు, అబ్దుల్ జలీల్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.




# కొత్తూరు సుబ్బరాయునిలో ప్రముఖ వైద్యులు డాక్టర్ సోమశేఖర్ రెడ్డి పూజలు



**పాణ్యం ప్రతినిధి. నంది పత్రిక:**ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు నంద్యాల ప్రముఖ వైద్యులు డాక్టర్ సోమశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ఆలయ అర్చకులు కంపమల్ల నారాయణస్వామి, క్రిష్ణయ్య స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు డాక్టర్ సోమశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పూలమాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించి స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేసి, వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఖరీఫ్ కనీస మద్దతు ధరల ఉత్తర్వుల కాపీలు దగ్ధం.






**వ్యవసాయ పంటల మద్దతు ధరల నిర్ణయంలో కేంద్ర ప్రభుత్వ మోస పూరిత వైఖరిని ఖండించండి.**

**పెంచిన రసాయనిక ఎరువులు-పెట్రోల్ -డీజల్ ధరలను తగ్గించాలి**

**కొత్త ఎంఎస్పి ధరలు రైతులకు నష్టం.**

**ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం డిమాండ్.**

**బేతంచెర్ల మే 27( నందిపత్రిక ).** ఆల్ ఇండియా కిసాన్ సభ ( ఎఐకెఎస్ ), సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్ కెఎం) రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా, బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో ఎపి.రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు నీలి కిష్టన్న అధ్యక్షతన ఆర్ఎస్. రంగాపురం గ్రామ రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.లంక సుబ్బరాయుడు హాజరై మాట్లాడుతూ,వ్యవసాయ పంటల మద్దతు ధరల నిర్ణయంలో కేంద్ర ప్రభుత్వం మోసపురిత వైఖరిని అవలంభించిందన్నారు. అందు కొరకే కేంద్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఖరీఫ్ కనీస మద్దతు ధర (ఎంఎస్ పి ) ఉత్తర్వుల కాపీలను, గ్రామ గ్రామాన దహనం చేయండని పిలుపు నిచ్చిందన్నారు. ఎంఎస్ పి దగ్ధంతో పాటు ఎరువులు, డీజల్, పెట్రోల్ ధరలను భారీగా పెంచడం, పైగా వాటిని బ్లాక్ మార్కెట్ తరలించడానికి వ్యతిరేకంగా నిరసనలు ప్రదర్శనలు నిర్వహించాలని అన్నారు. వెంటనే ఈ నకిలీ ఎం.ఎస్.పిని డీజల్, పెట్రోల్ ధరల పెంపును ఉపసంహా రించుకోవాలని, సి2+50% ఫార్ములా ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలు నిర్ణయించాలని, మద్దతు ధరల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక ఎ2+ ఎఫ్ఎల్ ఫార్ములాను విరమించుకోవాలని, అంతర్జాతీయ మార్కెట్లో పెరిగిన క్రూడ్ ఆయిల్ ధరలను ఆయిల్ పూల్ ఖాతా నుండి భరించాలని, రైతు, ప్రజలకు పెట్రోల్, డీజల్ ధరల భారం నుండి ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతులతో కలిసి, కేంద్ర ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన కనీస మద్దతు ధర ఉత్తర్వుల కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు యామసాని చంద్ర శేఖర్ రెడ్డి,గిద్దలూరు కృష్ణా రెడ్డి, పుల్లారెడ్డి, బంకు కృష్ణా రెడ్డి, పఠాన్ నబిరసుల్,బి.వెంకట సుబ్బయ్య,వెంకట రమణయ్య పాపయ్య, గణయ్య, ఈశ్వరయ్య, శివ నారాయణ, జలాల్ ఖాజా హుసేన్, సప్పిడి రమణయ్య, మద్దయ్య, గౌస్ ఫీరా, ఎల్లప్ప,వడ్ల హుసేన్ బాష, లక్ష్మన్న, జంపింగ్ బాష తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ బందోబస్తుపై ఎస్పీ ప్రత్యేక దృష్టి.

## వెలుగోడు పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ.



**వెలుగోడు, మే 27 (నంది పత్రిక):** ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్ (ఈద్–ఉల్–అజ్హా) సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరన్ బుధవారం వెలుగోడు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు జరుగుతున్న చర్యలను స్వయంగా సమీక్షించారు.ముందుగా పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన ఎస్పీ, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, నమోదైన కేసుల వివరాలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా వెలుగోడు మండల భౌగోళిక పరిస్థితులు, సమస్యలతో కూడిన గ్రామాలు, నేరాల స్థితిగతులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం పలు గ్రామాలను సందర్శించి స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు. నేరాలతోపాటు సమస్యల శాశ్వత పరిష్కారానికి అవసరమైన చర్యలతో సిబ్బందికి సూచనలు చేశారు.అలాగే పోలీస్ సిబ్బంది విధులు, వారికి ఉన్న సమస్యలు, వసతులపై కూడా ఎస్పీ వివరాలు తెలుసుకున్నారు.బక్రీద్ ప్రార్థనలపై ముందస్తు సమీక్ష రేపు జరగనున్న బక్రీద్ ప్రార్థనల సందర్భంగా ప్రతి గ్రామంలో నిర్వహించే వేడుకల వివరాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈద్గాల వద్ద ప్రార్థనలు ప్రారంభమయ్యే సమయం, ముగింపు సమయం, హాజరయ్యే భక్తుల సంఖ్య గురించి అధికారులతో చర్చించారు.పండుగ శాంతియుత వాతావరణంలో జరిగేలా, ట్రాఫిక్ మరియు భద్రతా సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సబ్ డివిజన్ డీఎస్పీ రాంజినాయక్ సిఐ సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై బి సురేష్ మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మహానాడులో హైలైట్... టీడీపీకి రూ.5 కోట్ల విరాళం ఇచ్చిన వేమిరెడ్డి దంపతులు

అమరావతిలో జరుగుతున్న టీడీపీ మహానాడుకు తొలిరోజే విరాళాల వెల్లువ కురిసింది. పార్టీకి ఆర్థికంగా అండగా నిలుస్తూ పలువురు నేతలు భారీ మొత్తంలో విరాళాలు ప్రకటించారు. ముఖ్యంగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన భార్య, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రూ. 5 కోట్ల భారీ విరాళం ప్రకటించి అందరి దృష్టిని ఆకర్షించారు. వీరి ప్రకటన మహానాడులో ప్రధాన హైలైట్‌గా నిలిచింది. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు రూరల్ క్లస్టర్ నెం.3 మహానాడులో పాల్గొనగా, ప్రశాంతి రెడ్డి మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో మహానాడులో పాల్గొన్నారు.తొలిరోజు మహానాడు ముగిసేసరికి పార్టీకి సుమారు రూ. 12 కోట్ల విరాళాలు అందాయి. వేమిరెడ్డి దంపతుల తర్వాత ఎంపీ సానా సతీష్ రూ. 1.5 కోట్లు ప్రకటించారు. అలాగే మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, భాష్యం రామకృష్ణ తలో కోటి రూపాయల చొప్పున విరాళం అందించారు.మరోవైపు, మహానాడులో ప్రవేశపెట్టిన పలు తీర్మానాలపై 48 మంది నేతలు ప్రసంగించి తమ అభిప్రాయాలను పంచుకున్నారు. సూపర్ సిక్స్‌ను చూసి ఓర్వలేకపోతున్నారు: ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితమ ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలు సూపర్ పవర్‌లా పనిచేస్తున్నాయని, దీనిని చూసి గొడ్డలి పార్టీ (వైసీపీ) ఓర్వలేక దుష్ప్రచారం చేస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆరోపించారు. మహానాడు కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. ఏ పేదవాడి ఇంటికి వెళ్లి చూసినా సూపర్ సిక్స్ పవర్ తెలుస్తుందని ఆమె అన్నారు.

ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరిస్తూ, "తల్లికి వందనం" కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు అందించామని, గత ప్రభుత్వం కేవలం 42 లక్షల మందికే ఈ పథకాన్ని పరిమితం చేసిందని తెలిపారు. "అన్నదాత సుఖీభవ" ద్వారా 46.85 లక్షల మంది రైతులకు రూ.8,985 కోట్లు ఇచ్చామని, ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయాన్ని నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. "స్త్రీశక్తి" పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటివరకు 63 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. "దీపం–2" ద్వారా 4 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామన్నారు.

# చంద్రబాబు స్ఫూర్తిగానే ఆ సినిమా తీశారు: మహానాడులో కిరాక్ ఆర్పీ

అర్జున్ హీరోగా శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'ఒకేఒక్కడు' సినిమాకు స్ఫూర్తి టీడీపీ అధినేత చంద్రబాబేనని ఆ పార్టీ కార్యకర్త కిరాక్ ఆర్పీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు గారిని ఆదర్శంగా తీసుకునే ఆ సినిమా తీశారని ఆయన అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన మహానాడు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. "అందరికీ నమస్కారం. ఈ రోజు మహానాడు వేదికపై నుంచి మాట్లాడుతున్నందుకు చాలా గర్వంగా ఉంది. ముందుగా ఇద్దరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ధన్యవాదాలు ఎవరికంటే... 1995లో పార్టీని కాపాడిన చంద్రబాబుకు, 2024లో రాష్ట్రాన్ని ఒక రాక్షసుడి నుంచి కాపాడిన ఆయన తనయుడు లోకేష్

# నంద్యాల జిల్లా కానాలలో టిడిపి మట్టి మాఫియా ఘోరం!...







## అడ్డుకుంటే జేసీబీతో తొక్కిస్తామంటూ బెదిరింపులు! రూరల్ తహశీల్దార్ శ్రీ వాణి కి పిర్యాదు చేసిన బాధితుడు.

**నంద్యాల సిటీ బ్యూరో మే 27 ( నంది పత్రిక )** నంద్యాల మండలం కానాల గ్రామంలో మతి మాఫియా రెచ్చిపోతుంది.గ్రామానికి చెందిన ఉప్పరి మహేష్ కు చెందిన పొలంలో మట్టి మాఫియా అనుమతి లేకుండా మట్టిని తవ్వుతుండగా బాధితుడు వెళ్లి అడగడంతో జేసీబీ తో తొక్కి చంపేస్తామని బెదిరించారని బాధితుడు పేర్కొంటున్నారు. భయంతో ప్రాణాలు కాపాడుకొని రూరల్ తహశీల్దార్ శ్రీ వాణి కి పిర్యాదు చేశాడు.వివరాల్లోకి వెళితే నంద్యాల మండలం కానాల గ్రామంలో రెచ్చిపోతున్న తెలుగుదేశం అక్రమార్కులు! న్యాయం చచ్చిపోయిందా? చట్టం నిద్రపోతోందా? అండగా నిలవాల్సిన అధికారులు కళ్లు మూసుకున్నారా? నంద్యాల జిల్లా కానాల గ్రామంలో మట్టి మాఫియా ఎంతగా రెచ్చిపోతుందో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనం. తరతరాలుగా నమ్ముకున్న భూమిని కళ్లముందే తవ్వేస్తుంటే... నా పొలం లో మట్టిని తవ్వ వద్దని అడ్డుకున్న ఒక సామాన్య రైతును, 'జేసీబీతో తొక్కి చంపేస్తాం' అంటూ మృగాల్లా గాండ్రించారు. కన్నీరు మున్నీరవుతూ ఆ బాధితుడు అధికారుల చుట్టూ తిరుగుతున్నా... నేటికీ స్పందన కరువైంది. అసలు కానాల గ్రామంలో ఏం జరుగుతోంది? పగలు రేయి తేడా లేదు... అక్రమార్కులకు అడ్డూ అదుపూ లేదు! నంద్యాల జిల్లా కానాల గ్రామంలో గత ఐదు రోజులుగా మట్టి మాఫియా యథేచ్ఛగా పగలు రాత్రి తేడా లేకుండా జేసీబీలు పెట్టి మట్టిని తరలిస్తున్నారు. భూమాత గుండెను తవ్వి పోస్తూ.. కోట్లు సంపాదిస్తున్నారు ఈ అక్రమార్కులు. ఈ దారుణంపై మీడియా కోడై కూసినా... రెవెన్యూ అధికారులు మాత్రం గుర్రక పెట్టి నిద్రపోతున్నారు. ఉప్పరి మహేష్. కానాల గ్రామానికి చెందిన సామాన్య రైతు. సర్వే నంబర్ 1269 లో తన తాత ముత్తాతల కాలం నుండి వారసత్వంగా వచ్చిన మూడు ఎకరాల ఇరవై సెంట్ల భూమే ఈయనకు సర్వస్వం. ఆ భూమినే నమ్ముకుని బతుకుతున్నాడు. కానీ, ఈ మట్టి రక్కసి కన్ను ఆ పేద రైతు భూమిపై పడింది. మహేష్కు తెలియకుండానే... దాదాపు ఒక ఎకరా పొలాన్ని జేసీబీలతో గుల్ల చేసేశారు. పంట పండాల్సిన చేనును.. శ్మశానంలా మార్చేశారు!తన పొలాన్ని తవ్వేస్తున్నారని తెలిసి... కడుపు మండి అడ్డుకోవడానికి వెళ్లాడు ఆ రైతు. కానీ అక్కడ ఎదురైంది సాటి మనుషులు కాదు... రాక్షసులు! "అడ్డ వస్తే జేసీబీతో తొక్కించి చంపేస్తాం" అంటూ జేసీబీ డ్రైవర్ వలి దౌర్జన్యానికి దిగాడు. ప్రాణ భయంతో వణికిపోయిన ఆ పేద రైతు... కన్నీళ్లతో అక్కడి నుంచి పరుగులు తీశాడు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని... న్యాయం చేయాలంటూ నంద్యాల మండల రూరల్ తహసీల్దార్ శ్రీవాణి కాళ్లవేళ్లపడ్డాడు బాధితుడు మహేష్. తన పొలాన్ని కాపాడాలని, నన్ను చంపేస్తామంటున్నారు రక్షించండి అంటూ వినతి పత్రం సమర్పించాడు.గత వారం రోజులుగా పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్న అధికారులకు తెలియకపోవడం విశేషం.వారం రోజులుగా మట్టిని తవ్వుతున్న విషయాన్ని ప్రసార సాధనాల్లో వస్తున్న ఇప్పటివరకు అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం విశేషం.



## ఉపాధి పనికి వెళ్లి అనారోగ్యానికి గురై తిరిగిరాని లోకాలకు వెళ్లిన రమణమ్మ



**శిరివెళ్ల(నంది పత్రిక) :** సిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామానికి చెందిన ఉప్పు రమణమ్మ అను మహిళ బుధవారం ఉదయం ఉపాధి పనికి వెళ్లి అనారోగ్యానికి గురై తిరిగిరాని లోకాలకు వెళ్లినదని కుటుంబ సభ్యులు బంధుమిత్రులు విలకించారు. రోజువారీగా వెళుతున్నట్టే ఉపాధి పనికి వెళ్లడం జరిగిందని చాతిలో నొప్పి రావడం వల్ల చికిత్స నిమిత్తం నంద్యాలకు వెళుతుండగా మార్గ మధ్యలో తుది శ్వాస వదిలినట్లు తెలిపారు. మృతురాలికి భర్త ఇద్దరు కూతుర్లు ఉన్నారని భర్త ఉప్పు తిమ్మయ్య హమాలీ పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నారని తెలియజేశారు. బాదిత కుటుంబాన్ని పలువురు పరామర్శించి నివాళులర్పించారు. ఉపాధి పనికి వెళ్లి రమణమ్మ మృతి చెందిన కారణంగా ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు సూచించారు.

## మోడల్ స్కూల్ 6 వ తరగతి సెలక్షన్ లిస్ట్ విడుదల



**బేతంచెర్ల మే 27 ( నంది పత్రిక).** బేతంచెర్ల మండలం గోరుమానకొండ ఎపి.మోడల్ స్కూల్లో 6వ తరగతి ప్రదేశం కొరకు వ్రాసిన పరీక్ష ఫలితాల ఎంపిక జాబితాను ప్రభుత్వం విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ టి.మరియ దాసు తెలియజేశారు. 6 వ తరగతిలో ప్రవేశం కొరకు ఎంపికైన విద్యార్థుల యొక్క జాబితా పాఠశాలలో ఉన్నదని, పరీక్ష వ్రాసిన విద్యార్థులు పూర్తి వివరాల కోసం స్థానిక మోడల్ స్కూల్లో సంప్రదించి, వివరాలు తెలుసుకోవచ్చని, ఎంపికైన విద్యార్థులు వెంటనే పాఠశాలకు వచ్చి, సంబంధిత సర్టిఫికెట్లను సమర్పించడం ద్వారా ప్రవేశాన్ని పొందవచ్చని తెలియజేశారు. మొత్తం 118 మంది అప్లై చేయగా, ఇందులో 113 మంది విద్యార్థులు పరీక్ష వ్రాస్తే,అందులో 100 మందిని రోస్టర్ కం మెరిట్ ఆధారంగా సెలెక్ట్ చేసినట్టు ప్రిన్సిపల్ తెలియజేశారు.

## పండుగ వాతావరణంలో మహానాడు : టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి



**శిరివెళ్ల (నంది పత్రిక):** సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో గల టిటిడి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మినీ మహానాడు కార్యక్రమం పండుగ వాతావరణం లో కొనసాగిందని నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ చేసావు రెడ్డి పేర్కొన్నారు. ఎర్రగుంట్ల గ్రామంలో జరిగిన మినీ మహానాడు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మరియు జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరు శకుంతలమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కోటపాడు గ్రామం నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి మినీ మహానాడులో పాల్గొన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి సారంగంలో సంక్షేమ పథకాలు ప్రజారాజ్యకంగా కొనసాగుతున్నాయని అన్నారు.

## సంగమేశ్వరంలో శుక్ల ఏకాదశి పూజలు



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండల పరిధిలోని సప్తనదీ సంగమేశ్వరాలయంలో ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ బుధవారం అధికజేష్ట మాస శుక్ల ఏకాదశి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భాలయంలోని వేపధారు శివలింగానికి పూలమాలతో అలంకరించి కృష్ణాజలాలతో అభిషేకించారు. అనంతరం కుంకుమార్చన, పుష్పార్చన, బిల్వార్చన, మహా మంగళహారతీ వంటి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## జిల్లాలో జరుగుతున్న గృహ గణన నమోదు కార్యక్రమాన్ని మరో రెండు రోజుల్లో నూరు శాతం పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ మే 27నంది పత్రిక** కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి బుధవారం జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్, పురపాలక సంఘాలు మరియు మండలాల వారీగా గృహ గణన నమోదు ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గృహ గణన నమోదు కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోపు పూర్తి చేయడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా డోర్ లాక్ గృహాలు, ఖాళీగా ఉన్న ఇళ్లను మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా అపార్ట్మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇండస్ట్రియల్ కాలనీలు, పారిశ్రామిక సంస్థల పరిధిలోని నివాస గృహాలు ఎక్కడా మిస్ కాకుండా ప్రత్యేక దృష్టితో నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో చార్జ్ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఎన్యుమరేటర్లు సమన్వయంతో పనిచేసి ప్రతి గృహాన్ని కవర్ చేయాలని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రోజువారీ ప్రగతిని సమీక్షించాలని సూచించారు. ఎటువంటి పొరపాట్లు, లోపాలు లేకుండా గృహ గణన నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిర్వహిస్తున్న గృహ గణన నమోదు ప్రక్రియ భవిష్యత్ ప్రణాళికలు, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. అందువల్ల ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



## వెలుగోడులో టిడిపి మహానాడు ఘనంగా వేడుకలు.

### ఎల్ఈడీ స్క్రీన్తో ప్రత్యక్ష ప్రసారం.



**వెలుగోడు, మే 27 (నంది పత్రిక):** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక మహానాడు కార్యక్రమం నంద్యాల జిల్లా వెలుగోడులో బుధవారం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మరియు టిడిపి జాతీయ అధ్యక్షుడు ఎన్. చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త అన్నారపు శేషి రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు హైబ్రిడ్ విధానంలో మహానాడు జరగనుంది.వెలుగోడులోని తెలుగుగంగ విశ్రాంతి భవనం ఆవరణను పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు, అలంకరణలతో ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. అమరావతిలో జరుగుతున్న మహానాడులో ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేయడంతో కార్యకర్తలు ఆసక్తిగా ప్రసంగాలను వీక్షించారు. కార్యక్రమ ప్రాంగణం మొత్తం తెలుగు తమ్ముళ్ల నినాదాలతో మారుమోగింది.ఈ విభాగాన్ని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ ప్రోత్సాహం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, గ్రామస్థాయిలో టిడిపి విస్తరణపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలకు చేరువ కావాలని కోరుతున్నారు.అలాగే మహిళా కార్యకర్తలను గుర్తిస్తూ వారికి ప్రత్యేక సన్మానం నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ గ్రామాల నుంచి పెద్దఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని మహానాడు విజయవంతానికి సహకరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముల్లా అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షుడు మోమిన్ రసూల్, మండ్ల శంకర్ రెడ్డి, ఆసార్ వజీర్, మైనార్టీ నాయకులు అమీర్ హంజా, లాయర్ సిద్ధిక్ అహ్మద్, డాక్టర్ జాకీర్ హుసేన్, అమీర్ ఖాన్, టైలర్ సయ్యద్, హిదాయత్ అలీ ఖాన్, ఎల్లల కృష్ణుడు, బలుసా రాము, సంజీవయ్య, నాగార్జున, బంకు శీను, వీరభద్రుడు, మిద్దె రహిమాన్, మద్దెల శంకర్ రెడ్డి, ఇంతియాజ్, ముజీబ్, తదితరులతో పాటు వివిధ గ్రామాల బూత్ ఇంచార్జీలు, పార్టీ నాయకులు, మహిళలు, తెలుగుదేశం కార్యకర్తలు తెలుగు తమ్ముళ్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను ఎటువంటి తప్పులు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలి



### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ మే 27నంది పత్రిక** భీమవరం పట్టణంలోని ఎడ్వర్డ్ ట్యాంక్ పరిధిలో ఉన్న స్వర్ణ వార్డు కార్యాలయం నెంబర్-22ను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులతో (బి.ఎల్.ఓలు) సమావేశమై ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో ఓటర్ల మ్యాపింగ్ శాతం తక్కువగా ఉండటంపై ఆరా తీసిన కలెక్టర్, కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారా, విదేశాలలో నివసిస్తున్నారా వంటి వివరాలను సమగ్రంగా సేకరించి ఖచ్చితమైన సమాచారంతో మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కరించుకోవాలని బి.ఎల్.ఓలకు తెలిపారు. అనంతరం పర్సెప్షన్ మానిటరింగ్ యూనిట్ యాప్ ను పరిశీలించి స్వర్ణ వార్డు ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాల అమలు, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుల పనితీరు వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించేందుకు ఉపయోగించే మానిటరింగ్ వ్యవస్థ పర్సెప్షన్ మానిటరింగ్ యూనిట్ యాప్ అన్నారు. ఈ యాప్ ద్వారా అధికారులు సాధారణంగా ప్రభుత్వ సేవలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా, సచివాలయ సిబ్బంది పనితీరు ఎలా ఉంది, సంక్షేమ పథకాలపై ప్రజల సంతృప్తి స్థాయి, ఫిర్యాదులు లేదా సమస్యలు ఉన్నాయా, గ్రామ/వార్డు స్థాయిలో సేవల నాణ్యత యాప్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రజల స్పందనను నేరుగా సేకరించి, ప్రభుత్వ సేవలను మెరుగుపరచడానికి దోహాద పడుతుందన్నారు. అలాగే "మనమిత్ర" యాప్ వినియోగం ఆశించిన స్థాయిలో పెరగకపోవడంపై అధికారులను ప్రశ్నించి, ప్రజల్లో యాప్ వినియోగంపై మరింత అవగాహన కల్పించాలని సూచించారు.

**మూగజీవాల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి** వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మూగజీవాలకు త్రాగునీరు, ఆహారం అందించేందుకు మున్సిపల్ మరియు పశుసంవర్ధక శాఖలు చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. స్వర్ణ వార్డు కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన నీటి టబ్బులను తనిఖీ చేసి, పట్టణంలోని మరిన్ని ప్రాంతాల్లో కూడా మూగజీవాల కోసం నీటి సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. నీటిని తాగడానికి అక్కడకు వచ్చిన ఆవులకు జిల్లా కలెక్టర్ స్వయంగా అరటిపళ్లను తినిపించారు. టబ్బులను ప్రతిరోజూ శుభ్రపరిచి అనంతరం కొత్త నీటిని నింపాలని సూచించారు. పశుపక్షాదుల పట్ల ప్రజలు దయతో మెలిగి వాటి దాహార్తిన తీర్చేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కోటిలింగరాజు, సహాయ మున్సిపల్ కమిషనర్ ఏ.రాంబాబు, స్వర్ణ వార్డు సెక్రటరీ రుద్ర గుప్త, స్వర్ణ వార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జనగణన పై ఆర్డిఓ వెంకట శివ ఆగ్రహం



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 27 :** 2011లో జనగణన జరిగిన తర్వాత ప్రస్తుతం 2026 లో జనగణన జరుగుతూ ఉంది. దాదాపు 15 సంవత్సరాల తర్వాత జనగణన జరుగుతూ ఉంది. ప్రస్తుతం జన గణనకు సంబంధించి నిర్వహిస్తున్న పనిలో జనాభా చాలావరకు పెరగాల్సి ఉంది. కానీ చాలా వరకు జనాభా శాతం పెరగాల్సింది పోయి తగ్గుతూ ఉంది. ఇదేదో తేడాగా ఉంది. మీరు ఏం చేస్తున్నారంటూ ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో సందర్శించారు. అధికారులలో సమన్వయం లోపం కారణంగానే ఇలాంటి పరిస్థితి ఉందని ఆర్డిఓ అసహనం వ్యక్తం చేశారు. ఎంపీడీవో గాయత్రి తాసిల్దార్ పద్మావతమ్మల మధ్య సమన్వయ లోపం కారణంగానే ఇలాంటి పరిస్థితి తలెత్తుతూ ఉందని ఆర్డిఓ అన్నట్లుగా తెలుస్తోంది. జనగణన సర్వేలో మండల అధికారులు కలిసి పనిచేయడం లేదని, ఈ కారణంగానే జనగణనలో తేడాలు వస్తున్నాయని అన్నట్లుగా తెలుస్తోంది. ఎన్ని మోటర్లు నిర్వహిస్తున్న జన గణన కార్యక్రమంపై సూపర్వైజర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లుగా తెలుస్తుందని ఆర్డిఓ అన్నట్లుగా తెలుస్తోంది. 2011 జనగణనతో పోలిస్తే, చాలా గ్రామాలలో జనాభా శాతం పడిపోయిందని, ఈ విషయంపై సమీక్షలు నిర్వహించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా ఉండటం పట్ల ఆర్డిఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. గాలి చెన్నయ్యపాలెం గ్రామంలో 300 మందికి పైగా గతంలో పోలిస్తే జనాభా తగ్గారని, బండి ఆత్మకూరు గ్రామంలో 2011 జనగణనతో పోలిస్తే దాదాపు 800 కు పైగా జనాభా తగ్గడంలో కారణాలు ఏమిటో అధికారులు విశ్లేషించాలని అన్నారు. అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగానే ఇలాంటి పరిస్థితి తలెత్తుతూ ఉందని, ఇకనైనా మీ పద్ధతులు మార్చుకొని జనగణన విషయంలో ప్రత్యేక దృష్టి సారించి ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేయడంలో అందరూ కృషి చేయాలని ఆర్డీవో అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు అన్నంపురుషోత్తం, చంద్రమౌళి, సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ మండల సర్వే నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఆర్డీవో ఒకవైపు జనగణన పై సమీక్ష నిర్వహిస్తూ ఉంటే, ఎంపీడీవో గాయత్రి తనకేమీ పట్టనట్లు చరవాణితో కాలక్షేపం చేస్తూ ఉండటం కోసమెరుపు.

# ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అన్ని పార్టీల సహకారం అవసరం

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి .

**బీమవరం బ్యూరో చీఫ్ మే 27 నంది పత్రిక** భీమవరం కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో బుధవారం ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ - సర్ ) కార్యక్రమంపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు ఖచ్చితమైన ఓటర్ల జాబితా ఎంతో కీలకమని అన్నారు. అర్హత కలిగిన ప్రతి పౌరుని పేరు ఓటర్ల జాబితాలో నమోదు చేయడంతో పాటు, మరణించిన, ఇతర ప్రాంతాలకు మారిన లేదా డూప్లికేట్‌గా ఉన్న ఓటర్ల పేర్లను నిర్ధారిత విధానంలో తొలగించాలని సూచించారు. ఓటర్ల జాబితా ప్రక్రియలో కచ్చితత్వం, సంపూర్ణత పెంపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని, వారు ఓటర్ల నమోదు, సవరణలు, తొలగింపుల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం షెడ్యూల్లో భాగంగా జూన్ 5 నుంచి 14 వరకు ట్రైనింగ్ మరియు ప్రింటింగ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 15 నుంచి జూలై 14 వరకు బూత్ లెవెల్ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల నమోదు ప్రక్రియ చేపడతారని పేర్కొన్నారు. జూలై 14న పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, జూలై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ జరుగుతుందని తెలిపారు. జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులపై అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. జూలై 21 నుంచి సెప్టెంబర్ 18 వరకు దరఖాస్తులు, అభ్యంతరాల పరిశీలన అనంతరం తుది నిర్ణయాలు తీసుకుంటామని, సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తామని వెల్లడించారు. 2002 సంవత్సరపు ఓటర్ల జాబితాతో కొత్తగా రూపొందించే తుది జాబితాను అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. ఓటరు నమోదు కోసం అవసరమైన పత్రాలు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రతి పౌరుడు సంబంధిత పత్రాలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. 1987 జూలైకి ముందు,

జూలై 1,1987 నుండి డిసెంబర్ 2, 2004 మధ్య భారతదేశంలో జన్మించినట్లయితే పుట్టిన తేదీ, పుట్టిన ప్రదేశాన్ని నిర్ధారించే ప్రభుత్వ, స్థానిక సంస్థలు, బ్యాంకులు, తపాలా శాఖ, ఎల్ఐసి లేదా ప్రభుత్వరంగ సంస్థలు జారీ చేసిన గుర్తింపు పత్రాలు సమర్పించవచ్చన్నారు. అలాగే తండ్రి లేదా తల్లికి సంబంధించిన పుట్టిన తేదీ లేదా పుట్టిన ప్రదేశాన్ని నిర్ధారించే ఏదైనా పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందన్నారు. డిసెంబర్ 2,2024 తర్వాత జన్మించిన వారు జనన ధృవీకరణ పత్రం, పాస్‌పోర్టు, గుర్తింపు పొందిన విద్యాసంస్థలు జారీ చేసిన విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు సమర్పించవచ్చన్నారు. గిరిజన ప్రాంతాల్లో జన్మించిన వారు అటవీ హక్కు ధ్రువీకరణ పత్రం సమర్పించవచ్చని తెలిపారు. అలాగే ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ తదితర కుల ధ్రువీకరణ పత్రాలను కూడా గుర్తింపు పత్రాలుగా ఉపయోగించవచ్చన్నారు.



**బీఎల్ఓల బాధ్యతలు కీలకం** బూత్ లెవెల్ అధికారులు బాధ్యతాయుతంగా ఇంటింటి పరిశీలన నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరిని నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఓటర్లకు దరఖాస్తులు నింపడంలో సహాయం చేయడం, సందేహాలు నివృత్తి చేయడం బీఎల్ఓల బాధ్యత అని పేర్కొన్నారు. అనుమానాస్పద, డూప్లికేట్, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను తప్పనిసరిగా ధృవీకరించాలని ఆదేశించారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం-6, పేరు తొలగింపు లేదా అభ్యంతరాల కోసం ఫారం-7, వివరాల సవరణ లేదా అదే నియోజకవర్గంలో చిరునామా మార్పు కోసం ఫారం-8 ద్వారా ఆన్‌లైన్‌లో లేదా బీఎల్ఓ, వీఆర్ఓ, ఏఈఆర్ఓ కార్యాలయాల ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువ ఓటర్లు, మహిళలు, వికలాంగులు, వృద్ధులు, వలస కార్మికులు, వెనుకబడిన వర్గాల ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే డూప్లికేట్ మరియు మరణించిన ఓటర్ల గుర్తింపుపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 14,74,981 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వెల్లడించారు. వీరిలో 7,22,178 మంది పురుషులు, 7,52,723 మంది మహిళలు, 80 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారని తెలిపారు. ఓటర్ల జాబితా అనుసంధానం ప్రక్రియలో ఆచంట నియోజకవర్గంలో 73.16 శాతం, పాలకొల్లు 61.39 శాతం, నరసాపురం 75.83 శాతం, భీమవరం 58.8 శాతం, ఉండి 70.18 శాతం, తణుకు 69.03 శాతం, తాడేపల్లిగూడెం 61.63 శాతం నమోదైందన్నారు. వీటిలో నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గం అత్యధిక మ్యాపింగ్ శాతం సాధించిందని తెలిపారు. అధికారులు, రాజకీయ పార్టీలు పరస్పర సమన్వయంతో పనిచేసి పారదర్శక ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఎన్నికల సెక్షన్ ఇన్చార్జి సూపరింటెండెంట్ మత్రాపు సన్యాసిరావు, టిడిపి ప్రతినిధి మరపట్ల శ్యాం బాబు, బిజెపి ప్రతినిధి తోట గంగరాజు, వైఎస్ఆర్సిపి ప్రతినిధి కామన నాగేశ్వరరావు, బీఎస్పీ ప్రతినిధి ఈద విజయం శేఖర్ బాబు, జెఎస్పీ ప్రతినిధి బి.శివయ్య, సిపిఐఎం ప్రతినిధులు ఎం.ఆంజనేయులు, ఎం.వైకుంఠ రావు, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత జంతువుల వధ, అక్రమ రవాణాపై కఠిన చర్యలు

### - బక్రీదు సందర్భంగా చట్టాలను పాటించాలి

### - జంతు హింసకు పాల్పడితే క్రిమినల్ కేసులు తప్పవు

### మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హెచ్చరిక




**అమరావతిబ్యూరో చీఫ్ , మే 27:నంది పత్రిక** బక్రీదు పండుగ సందర్భంగా జంతువుల వధ, రవాణా, సంరక్షణకు సంబంధించిన ప్రభుత్వ చట్టాలు, నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర వ్యవసాయ పశుసంవర్ధక శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జంతువుల రవాణా, సంరక్షణ , వధకు సంబంధించి ప్రత్యేక చట్టాలు అమలులో ఉన్నాయని, ఇవి జాతీయ స్థాయిలో రూపొందించబడినప్పటికీ, అనుమతులు , నిషేధాలు రాష్ట్రానికొక విధంగా ఉంటాయని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాంసాహార అవసరాల కోసం మేకలు, గొర్రెలు, పందులు, కోళ్లు, బాతులు, చేపలు , పునరుత్పత్తికి వినియోగించని గేదెలను మాత్రమే వధించేందుకు అనుమతి ఉందన్నారు. అయితే ఆవులు, దూడలు , ఒంటెల వధను రాష్ట్రంలో పూర్తిగా నిషేధించినట్లు స్పష్టం చేశారు. పశువులను రవాణా చేసే సమయంలో వాటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జంతు సంరక్షణ చట్టాలకు అనుగుణంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిమితికి మించి వాహనాల్లో పశు వులను తరలించడం, నిషేధిత జంతువులను వధించడం వంటి చర్యలు చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ఎవరైనా ఆవులు, దూడలు, ఒంటెలను వధించినా లేదా నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేసినా, జంతు హింస నివారణ చట్టం, ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధం , పశుసంరక్షణ చట్టం ప్రకారం కఠిన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు. బక్రీదు సందర్భంగా క్షేత్రస్థాయిలోని పశువైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలతో సమన్వయం చేసుకుని అనధికార పశువుల వధను అరికట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ చట్టాలు, నిబంధనలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం సమీప పోలీస్ అధికారులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. జంతు సంరక్షణ, గోవధ నిషేధ చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవించి, చట్టబద్ధంగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రజలకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ప్రారంభమైన మహానాడు-2026

### తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు-2026

### నియోజకవర్గంలోని 10 క్లస్టర్లలో ఎంతో విజయవంతంగా, భారీ స్థాయిలో కొనసాగింది.



**మంత్రాలయం, మే27, (నంది న్యూస్)** :మహానాడు కార్యక్రమంలో భాగంగా బుధవారం ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, తెలుగుదేశం జిందాబాద్" అంటూ నినాదాలతో కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి ,మంత్రాలయం అబ్సర్వర్ కెసి హరి , మాధవరం మాజీ సర్పంచ్ శ్రీ ఎన్. రఘునాథ్ రెడ్డి , ఎన్. రామకృష్ణ రెడ్డి , రాకేష్ రెడ్డి. ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మంత్రాలయం టౌన్ లో మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. అలాగే మిగతా మూడు మండలాల్లో కూడా డిజిటల్ స్క్రీన్‌ల ఏర్పాటుతో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల చేరికలను నిర్దేశించిన లక్ష్యాల మేరకు నూరు శాతం సాధించాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**బీమవరం బ్యూరో చీఫ్ మే 27నంది పత్రిక** కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి బుధవారం జిల్లా కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా విద్యాశాఖ అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో "బడి పిలుస్తోంది" కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల లక్ష్య సాధనకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. గత సంవత్సరం కంటే కనీసం 10 శాతం అధికంగా విద్యార్థుల చేరికలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల చేరికలతో పాటు అభ్యాసన సామర్థ్యాన్ని కూడా పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యతో పాటు ఆధునిక మౌలిక సదుపాయాలు, పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగులు, మధ్యాహ్న భోజన పథకం వంటి సౌకర్యాలపై తల్లిదండ్రులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల భారం మోస్తున్న తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న నాణ్యమైన సదుపాయాల గురించి తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలలు, మోడల్ ప్రైమరీ పాఠశాలలలో ఉన్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో అవసరమైన సదుపాయాలు ఉన్నాయో లేదో పరిశీలించి, లేని పక్షంలో సంబంధిత పాఠశాలలకు నోటీసులు జారీ చేయాలని ఎంఈఓలను ఆదేశించారు. "బడి పిలుస్తోంది" నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలంలో 5 సంవత్సరాల పైబడిన పిల్లలలో కనీసం 55 శాతం మంది 1వ తరగతిలో చేరేలా చూడాలని తెలిపారు. అదేవిధంగా 2వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రతి తరగతిలో అదనంగా 10 శాతం చేరికలు పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. జిల్లాలో మార్చి 2026 ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలు 72 శాతం నుండి 78 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. మొత్తం 9,567 మంది ఉత్తీర్ణులలో 1,764 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించడం ప్రభుత్వ పాఠశాలల నాణ్యతను ప్రతిబింబిస్తోందన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం, పీఎం శ్రీ సౌకర్యాలు, డిజిటల్ తరగతి గదులు, వృత్తి విద్య, స్కాలర్‌షిప్‌లు, క్రీడలు, కెరీర్ మార్గదర్శకత్వం వంటి అవకాశాలను ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఇ.నారాయణ, సమగ్ర శిక్ష ఏపీసీ పి.శ్యాంసుందర్, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు .

# ఇంటికన్నం దొంగతనం కేసులో ఇద్దరు అరెస్ట్



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** కర్నూల్ పట్టణం ఉద్యోగ నగర్ లో నివాసముండే తెలుగు చిన్న రంగడు కుటుంబ సమేతంగా కేదార్నాథ్ వెళ్లగా 21.4.2026 వ తేదీన సదరు చిన్న రంగడు ఇంటికి వేసి ఉన్నటువంటి తాళాన్ని గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టి ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించి వారు బీరువాలో దాచుకున్న సుమారు 13 తులాల బంగారు ఆభరణాలు మరియు కొంత నగదు దొంగలించి కు వెళ్లారు అని చిన్న రంగడు ఇచ్చినటువంటి ఫిర్యాదు మేరకు కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 96/2026 గా కేసు నమోదు చేయబడి, సదరు దొంగతనానికి పాల్పడినటువంటి ముద్దాయి ల యొక్క ఆచూకీ గురించి విచారిస్తుండగా సదరు దొంగతనానికి పాల్పడినటువంటి వ్యక్తులు తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందినటువంటి అబ్దుల్ మతిన్ మరియు పాములపాడు మండలం ఎర్రగూడూరు గ్రామం నివాసస్థుడైన దేవరశెట్టి శివకృష్ణగా తెలియ వచ్చింది. సదరు ఇద్దరు ముద్దాయిలను నిన్నటి దినం మునగాలపాడు గ్రామ శివారులో అరెస్టు చేసి వారిద్దరి ని రిమాండ్ కు తరలించడం జరిగింది. సదరు అబ్దుల్ మతిన్ పై మహబూబ్నగర్, జడ్చర్ల హైదరాబాద్, సదాశివపేట మొదలగు పోలీస్ స్టేషన్ లలో సుమారు 6 కు పైగా కేసులు కలవు. అదేవిధంగా శివకృష్ణ మీద కూడా జడ్చర్ల, మహబూబ్ నగర్ పోలీస్ స్టేషన్ లలో మూడుకు పైగా కేసులు నమోదు అయ్యాయి. హైదరాబాద్ లో అబ్దుల్ మతీన్ మొదట్లో ఐఐటి సంగారెడ్డి లో ట్రాన్స్పోర్ట్ సూపవైజర్ గా పనిచేస్తున్న క్రమం లో ఒక అమ్మాయి విషయంగా గొడవపడి గా సదాశివపేట లో ఇతని పై హత్యాయత్నం కేసు మరియు ఒక మైనర్ అమ్మాయి పై అఘాయిత్యం చేసినందుకుంగాను ఫోక్సో కేసు కూడా నమోదవ్వగా, రిమాండ్ కి వెళ్లి, బెయిల్ పై బయటికి వచ్చి అటు నుండి ఉద్యోగాన్ని కోల్పోయి చెడు అలవాట్లకు లోనయ్యి ఆ సమయం లో పరిచయమైన పాములపాడు మండలం యర్రగూడూరు గ్రామస్థుడైనా దేవరశెట్టి శివకృష్ణ తో కలిసి వారి విలాస జీవితానికి అప్పులు చెయ్యడం, ఆ అప్పులను తీర్చే క్రమంలో దొంగలుగా మారడం జరిగింది. వీరి నుండి దొంగతనం చేసినటువంటి బంగారు ఆభరణాల యొక్క రికవరీని ఇంకా చేయాల్సి ఉంది.సదరు కేసులో ఎస్సై గోపినాథ్, కానిస్టేబుల్ సుబ్బారాయుడు మరియు మురళి లు ప్రత్యేక బృందంగా ఏర్పడి ముద్దాయిలను పట్టుకువడం లో చురుకుగా వ్యవహరించారు.

# పెన్షన్ పంపిణీ అధికారులతో సమీక్ష..

## ఎంపీడీవో మీటింగ్ తాహిర్ హుస్సేన్



**చాగలమర్రి మే 27నంది పత్రిక** మండల కేంద్రమైన చాగలమర్రిలోని ఎంపీడీవో కార్యాలయంలోని సభా భవనంలో బుధవారం పెన్షన్ పంపిణీ అధికారులతో ఎంపీడీవో తాహిర్ హుస్సేన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారులతో దురుసుగా ప్రవర్తించకుండా పారదర్శకంగా పంపిణీ చేయాలని సూచించారు. సమయపాలన పాటించి పెన్షన్ అందే విధంగా అందుబాటులో ఉండాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో, గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తారకేశ్వరి పెన్షన్ పంపిణీ అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డులు నిర్మించుకోవాలి...ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకొని, వాటినే క్రమం తప్పకుండా వినియోగించుకోవాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు సూచించారు.. పంచలింగాల గ్రామంలో టీజీవి గ్రూప్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీ.ఎస్.ఆర్) నిధులు రూ.15 లక్షలతో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ఆయన ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన వల్ల నీరు, గాలి కలుషితమై అనేక ప్రాణాంతక వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని తెలిపారు...ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, సచివాలయం ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# కేరళ మాజీ సీఎం ఇంట్లో ఈడి దాడులు చేయడాన్ని ఖండించిన సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కేరళ మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) పినరయి విజయన్ ఇళ్లపై రాజకీయ ప్రేరేపిత ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జరిపిన దాడులను భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితిగా తీవ్రంగా ఖండిస్తున్నట్టు సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య పత్రికా ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికే ఆదర్శమైన పరిపాలన అందించి విద్యా వైద్యం ఉపాధి కల్పనలో కేరళ రాష్ట్రాన్ని అగ్ర భాగాన నిలిపిన కమ్యూనిస్టుల ప్రభుత్వం దానికి నాయకత్వం వహిస్తున్న మాజీ సీఎం పినరాయన్ విజయ్ అద్దె ఇంటిపైన బిజెపి ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేసే విధంగా ఇది దాడులు నిర్వహించడంబాధాకరమన్నారు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనేక రాష్ట్రాలలో వివిధ పార్టీలలో ఉన్న నాయకులను అనేక కేసుల్లో ఇరికిస్తూ ఈ డి, సి బి ఐ దాడులు నిర్వహిస్తూ వారి వైపుకు తిప్పుకుంటూ బిజెపిలో చేరిన వెంటనే వారి కేసులన్నీ మాఫీ చేసే, అందలమెక్కిస్తున్నారని అయితే వారి దౌర్జన్యాలను ప్రశ్నించే కమ్యూనిస్టులను టార్గెట్ గా చేసుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ దేశానికి ఆదర్శ పాలన అందించిన వారిపై ఈ విధంగా చేయడం ఎగ్గుచేటు అన్నారు బిజెపి దేశం పట్ల ప్రజల పట్ల విశ్వాసం అభివృద్ధిలో ప్రజల అవసరాలు తీర్చడంలో దృష్టి పెట్టాలి తప్ప నా అక్రమంగా దాడులు చేస్తే కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# రమాబాయి ఆత్మస్థైర్యం మహిళలకు ఆదర్శం



**కర్నూలు నంది పత్రిక....** రమాబాయి ఆత్మస్థైర్యం మహిళలందరికి ఆదర్శం అని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. కర్నూలు నందలి స్థానిక మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో జరిగిన రమాబాయి అంబేద్కర్ 91వ వర్ధంతి కార్యక్రమాన్ని మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి లు మాతా రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నంది విజయలక్ష్మి మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ తన త్యాగాల పునాదుల మీద బాబా సాహెబ్ అంబేద్కర్ ని ఒక మేరు పర్వతంగా నిలబెట్టిందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఒక్కో మెట్టు వెనుక రమాబాయి పంటి బిగువున బిగపట్టిన బాధ తాలూకు గాయాలు ఎన్నో ఉన్నాయని ఆమె అన్నారు. అంబేద్కర్ గారికి నిరంతరం నీడలా ఉంటూ ఎన్నో కష్టాలను అనుభవిస్తూ జీవితం సాగించడములో రమాబాయి ఆత్మస్థైర్యం మనకు అర్థం అవుతుందని ఆమె తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఉన్నత చదువులకోసం లండన్ వెళ్ళినప్పుడు ఎన్నో కష్టాలను అనుభవించి కుటుంబ బాధ్యతలను రమాబాయి ఒక్కరే నేరవేర్చుకుంటూ, తన పిల్లలు ఆకలితో అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన సందర్భంలో కూడా ఆమె అంబేద్కర్ కి ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపించిన గొప్ప మహిళ అని ఆమె తెలిపారు. అంబేద్కర్ బహుజన సమాజానికి ఎంత కృషి చేశారో అంతే కృషి అంబేద్కర్ గారికి రమాబాయి చేశారన్నది జగమెరిగిన వాస్తవమని ఆమె అన్నారు. మాతా రమాబాయి త్యాగాల నిలువెత్తు రూపము బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లక్ష్మి, ఎర్రం లక్ష్మి దేవి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి

### తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించడమే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**ఓటర్ల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) మ్యాపింగ్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని, తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించడమే లక్ష్యంగా పారదర్శకంగా ఈ ప్రక్రియను నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి /జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.బుధవారం నగరం లోని వన్ టౌన్ లో మాసూంబాషా దర్గా, బుధవారపేట లో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి, 2002 ఓటర్ల జాబితాను పరిగణ లోకి తీసుకుని 2025 ఓటర్ల వివరాలను సరిపోల్చుకుని ధృవీకరించుకోవాలన్నారు. ఎక్కడా తప్పులు జరగకూడదన్నారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించేలా, తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించడమే ఈ ప్రక్రియ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసే విధంగా మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కొన్ని చోట్ల ఒకే కుటుంబానికి చెందిన సభ్యుల ఓట్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో నమోదవుతున్నాయని, వాటిని వెంటనే సరిచేయాలన్నారు.అనంతరం కలెక్టర్ దామోదరం సంజీవయ్య స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలోన 142,143,144,145,146, 147 పోలింగ్ కేంద్రాల గురించి తెలుసుకున్నారు. దీూా యాప్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఆన్లైన్ ప్రక్రియ చేసే విధానాన్ని పరిశీలించారు. ప్రజలతో మాట్లాడుతూ, ఓటర్ల జాబితా తయారీలో అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు గా నమోదు కావాలని సూచించారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త ను మురికి కాలువల్లో వేయకుండా పారిశుధ్య సిబ్బందికి అందించి, నగర పరిశుభ్రతకు సహకరించాలని కలెక్టర్ ప్రజలను కోరారు..కార్యక్రమంలో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల నమోదు అధికారి మరియు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, ఏ ఈ ఆర్ వో /కర్నూలు అర్బన్ తహసీల్దార్ రవి, ఎన్నికల విభాగం సూపరిటెండెంట్ మురళి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, ఎలక్షన్ సూపర్వైజర్ లు, బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

## ఈ నెల 29 వ తేదీన పాణ్యం నియోజకవర్గంలో ఒక నెల- ఒక నియోజకవర్గం- 4 పర్యటనలు కార్యక్రమం 3 వ పర్యటన

### ఓర్వకల్లు మండల కేంద్రంలో శ్రీ జీవేశ్వర స్వామి దేవస్థాన కళ్యాణ మండపం లో ప్రజల నుండి వినతుల స్వీకరణ - జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




**కర్నూలు నంది పత్రిక బ్యూరో...**ఈ నెల 29 వ తేదీన పాణ్యం నియోజకవర్గంలో ఒక నెల- ఒక నియోజకవర్గం- 4 పర్యటనలు కార్యక్రమం 3 వ పర్యటన ఓర్వకల్లు మండల కేంద్రంలో శ్రీ జీవేశ్వర స్వామి దేవస్థాన కళ్యాణ మండపం లో నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఒక ప్రకటన లో తెలిపారు. 29 వ తేదీ ఉదయం 10 గంటల నుండి నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే, అధికారులు పాల్గొంటారని, కల్లూరు, ఓర్వకల్లు మండలాలు, నగర పరిధిలోని 16 వార్డ్ లలో ఉన్న ప్రజలు తమ సమస్యలను తెలుపుకోవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# 20 ఏళ్ల తర్వాత చిన్న బొంపల్లె చెరువుకు చేరిన నీరు

### భూగర్భ జలాల పెంపుదలకు వినూత్న అడుగు: ఇంకుడు గుంతల ద్వారా నీటి సంరక్షణ

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**జలధార జలహారతి కార్యక్రమం కింద చేపట్టిన ఫీడర్ పనుల ద్వారా 20 ఏళ్ల తర్వాత చిన్న బొంపల్లె చెరువుకు నీరు చేరడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.బుధవారం కోసిగి మండలం చిన్న బొంపల్లె, పల్లెపాడు గ్రామంలో జలధార జల హారతి కింద చేపట్టిన పనుల ఫలితంగా 20 సంవత్సరాల అనంతరం చెరువుకు వచ్చిన నీటిని బలవన వాగుకు సంబంధించిన ఫీడర్ ఛానెల్ పనులను రిటెన్షన్ పిట్స్ పద్ధతిలో చేపట్టి, ఇటీవల కురిసిన వర్షానికి పిట్స్ నిండడంతో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న జలధార జల హారతి కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. కోసిగి మండలం చిన్న బొంపల్లె పెద్ద బొంపల్లె మధ్య ఉన్న చెరువుకు ఫీడర్ పనులు పూర్తి కావడంతో ఇటీవల కురిసిన వర్షపు నీరు చెరువులోకి చేరిందన్నారు. రెండు ఫీడర్ల పనులు పూర్తవడంతో చిన్నపాటి జల్లులకే నీటి ప్రవాహం చెరువులోకి చేరిందన్నారు. ఇంకా భారీ వర్షాలు కురిస్తే చెరువు పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉందన్నారు. దీని వల్ల పరిసర గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి, బోర్లలో నీటి మట్టాలు మెరుగుపడతాయన్నారు. రైతులకు వ్యవసాయ అవసరాలకు, పశువులకు నీరు అందుబాటులో ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుత రోజుల్లో నీటి కొరతను అధిగమించడానికి, భూగర్భ జల మట్టాలను పెంచడానికి(నీటి నిల్వ మరియు ఇంకుడు గుంతల) వ్యవస్థ ఎంతో దోహదపడుతుందన్నారు. ఇందులో భాగంగా చేపట్టిన పూడికతీత, నీటి సంరక్షణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు. చిన్న బొంపల్లె చెరువులో ప్రస్తుతం 24 పిట్స్ పూర్తి చేయగా, మొత్తం 60 పిట్స్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు . ప్రతి పిట్ సుమారు 1.2 క్యూబిక్ మీటర్ల సామర్థ్యంతో ఉండటంతో, ఇటీవల కురిసిన రెండు రోజుల వర్షాలకు దాదాపు 56 వేల లీటర్ల నీటిని సంరక్షించినట్లు కలెక్టర్ తెలిపారు. అదే విధంగా పల్లెపాడు గ్రామంలోని బలవన వాగులో చేపట్టిన ఫీడర్ పనుల ద్వారా 76 ఇంకుడు గుంతల ఏర్పాటు ద్వారా ప్రతి గుంత ద్వారా దాదాపు 4,800 లీటర్ల వర్షపు నీటిని నిల్వ చేసి, భూమిలోకి ఇంకేలా చేశామన్నారు. 2 రోజులు వర్షాలు పడడం ద్వారా ఒక్కో గుంత ద్వారా 9,600 లీటర్ల నీరు భూగర్భంలోకి చేరిందన్నారు. ఈ విధంగా మొత్తం రికార్డు స్థాయిలో 7,29,600 లీటర్ల (7.29 లక్షల లీటర్లు) నీటిని భూగర్భంలోకి పంపి, నిల్వ చేయడం జరిగిందన్నారు. వ్యవస్థ ద్వారా వర్షపు నీరు వృథా కాకుండా నేరుగా భూమిలోకి చేరుతుందన్నారు. ఇది రాబోయే రోజుల్లో చుట్టుపక్కల ప్రాంతాల్లో బోరు బావులు, బావుల్లో నీటి మట్టాలు పెరగడానికి ఎంతో సహాయపడుతుందన్నారు. ప్రకృతి ప్రసాదించిన ప్రతి నీటి బొట్టునూ సంరక్షించడమే లక్ష్యం అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విధానం రాష్ట్రంలో ఎక్కడా అమలు కాలేదని, జిల్లాలో తొలిసారిగా చేపట్టిన ఈ ప్రయోగం విజయవంతమైందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, డ్వామా పిడి నరసింహ రెడ్డి , ఇరిగేషన్ డిఈ కిష్టప్ప పాల్గొన్నారు



## ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలి

### మాధవరం హౌసింగ్ లే ఔట్ లో రోడ్డు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటాం - జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో...**ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, హౌసింగ్ లే ఔట్ లో రోడ్డు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. బుధవారం మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలోని హౌసింగ్ లే ఔట్ ను కలెక్టర్ పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ హౌసింగ్ లే అవుట్ ను పరిశీలిస్తూ, అక్కడే ఉన్న లబ్ధిదారులు సుగుణ, ఈరన్న, జమ్మయ్య లతో మాట్లాడుతూ శ్రీ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులను ఆరా తీశారు.. కరెంట్, నీటి సౌకర్యం ఉన్నాయని రోడ్డు సమస్య ఉందని రోడ్డు వేయించాలని లబ్దిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు..రోడ్డు వేయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. హౌసింగ్ లే ఔట్ లలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హౌసింగ్ పీడీని ఆదేశించారు.. లబ్ధిదారులను మోటివేట్ చేసి ఇళ్లను త్వరగా నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలన్నారు. అవసరమైన చోట రుణాలు ఇప్పించాలని, దశలవారీగా పర్యవేక్షిస్తూ ఇళు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో హౌసింగ్ పిడి చిరంజీవి, డ్వామా పిడి నరసింహా రెడ్డి, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, మంత్రాలయం తహసిల్దార్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు..



# ముగిసిన పోలీసుల హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ శిక్షణ కార్యక్రమం



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశాల మేరకు, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పర్యవేక్షణలో పోలీసు అధికారులు, సిబ్బందికి హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల మెడిటేషన్ శిక్షణ కార్యక్రమం ఈరోజుతో ముగిసింది.జిల్లా పోలీసు కార్యాలయం పరేడ్ మైదానంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది యోగా, ప్రాణాయామం, ధ్యాన సాధన చేశారు.హార్ట్‌ఫుల్‌నెస్ ట్రైనర్లు శ్వాసక్రియలు, ఏకాగ్రత పెంపొందించే సాధనలు, మానసిక ఒత్తిడి తగ్గించే ధ్యాన విధానాలపై శిక్షణ అందించారు.ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత పెరిగి విధి నిర్వహణలో మరింత సమర్థత సాధించవచ్చని పోలీసు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో హోంగార్డ్ కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణమోహన్, హోంగార్డ్ డీఎస్పీ ప్రసాద్, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, పోలీసు సిబ్బంది, హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## పురుషుల కబడ్డీ విజేత వడ్డేమాన్ జట్టు..




**జూపాడుబంగ్లా,మే :27 :(నంది పత్రిక ):** జూపాడు బంగ్లా మండలంలోని పీలింగాపురం గ్రామంలో శ్రీ సుంకులా పరమేశ్వరి ఆలయ మూడవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కబడి పోటీలలో ప్రథమ బహుమతి వడ్డేమాన్ గ్రామానికి చెందిన జట్టు కైవసం చేసుకుంది. బుధవారం జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో 35 జట్లు పాల్గొన్నాయి. ఒకే ఒక్క రోజులో ఈ కబడ్డీ పోటీలను ముగించారు. పోటీల నిర్వహణకు దాతల సహకారంతో నగదు బహుమతులను అందజేయడం జరిగింది. మొదటి బహుమతి నందికొట్కూరు మండలం వడ్డమాను గ్రామానికి చెందిన జట్టు గెలుపొందగా 20 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ బహుమతిని వైసీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆర్థిక సహాయముతో అందజేయడం జరిగింది. అలాగే ద్వితీయ స్థానంలో గెలుపొందిన సాంబవరం జట్టుకు 15 వేల రూపాయలను నందికొట్కూరు వైసిపి సమన్వయకర్త డాక్టర్ సుధీర్ ఆర్థిక సహాయంతో బహుమతిని అందజేశారు. మూడవ స్థానంలో గెలుపొందిన పి లింగాపురం గ్రామానికి చెందిన హోం టీం నకు బొబ్బిలి బ్రదర్స్ అందజేసిన పదివేల రూపాయల నగదును అందించారు. నాలుగవ బహుమతిని ఐదువేల రూపాయలను నూనెపల్లి రమణారెడ్డి అందించారు. కబడ్డీ క్రీడాకారులకు భోజన వసతి కొరకు 15వేల రూపాయలను శ్రీధర్ రెడ్డి అందించారు. కబడ్డీ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారుల జట్లకు గ్రామ మాజీ సర్పంచ్, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి కేశవరెడ్డి నాగార్జున రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు హర్షవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,లింగారెడ్డి,నారాయణ, శేఖర్ రెడ్డి,ఓబులేష్,బుజ్జి వెంకటస్వామి తదితరుల సహకారంతో నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం

### రాష్ట్ర మంత్రి టీ.జీ. భరత్ గుప్తా

### రూ.1.67 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### పలు వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పనులకు శ్రీకారం

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** కర్నూలు నగరం మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్ గుప్తా అన్నారు. బుధవారం నగరంలోని పలు వార్డుల్లో రూ.1.67 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గుప్తా శంకుస్థాపనలు చేశారు. 9, 10, 11, 12, 13 వార్డుల్లో రూ.50 లక్షలతో సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ కాలువల మరమ్మతులు, 600 ఎంఎం సీసీ డ్రైనేజీ కాలువ నిర్మాణం, కమ్యూనిటీ టాయిలెట్ల మరమ్మతులు, ఫిషరీస్ కంపౌండ్ సమీపంలో సీసీ డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. 1, 2, 6 వార్డుల్లో రూ.27.49 లక్షలతో సీసీ డ్రైనేజీ కాలువల మరమ్మతులు, కల్వర్టుల పునరుద్ధరణ, సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. 18వ వార్డులో రూ.49.98 లక్షలతో సీసీ రోడ్డు విస్తరణ, 750 ఎంఎం సీసీ డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. 14, 15, 16, 17 వార్డుల్లో రూ.39.84 లక్షలతో బోర్‌వెల్ ఏర్పాటు, హెచ్‌డిపిఈ పైప్‌లైన్ నిర్మాణం, సీసీ డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ గుప్తా మాట్లాడుతూ.. నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. శనివారం నాడు వీసిన గాలివాన అనంతరం మున్సిపల్, విద్యుత్ శాఖల సిబ్బంది సమర్థవంతంగా పనిచేశారని ప్రశంసించారు. చంద్రబాబు సారథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం హయాంలోనే ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూసుకుంటుదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు స్మార్ట్ సిటీగా నగరాన్ని తీర్చిదిద్దేందుకు ఒక్కొక్క సమస్య పరిష్కారించుకుంటు ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. రూ.1.67 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు మూడు వారాల్లో పూర్తి చేస్తామన్నారు. వైజాగ్ తరహాలో నగరాన్ని తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు.



# జనగణన, ఎస్ఐఆర్ ప్రక్రియలను వేగవంతం చేయాలి






## లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం సహించం

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, మే 27(నంది పత్రిక):-** ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాలైన జనగణన మరియు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఆర్డీఓలు, ఎంపీడీఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో జనగణన పురోగతి 89.95 శాతానికి చేరుకున్నప్పటికీ, ఫీల్డ్ స్థాయిలో అధికారులు ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 2011 జనాభాతో పోల్చితే తక్కువ నమోదు ఉన్న గ్రామాలు, లాక్డ్ హౌసులు, ఖాళీ ఇళ్లు, సంస్థల వివరాల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గురువారం సెలవు దినమైనప్పటికీ పెండింగ్‌లో ఉన్న ప్రక్రియలను పూర్తి చేసి హెచ్‌ఎల్‌పీ క్లోజర్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్‌లో జిల్లాకు ప్రస్తుతం 68 శాతం పురోగతి నమోదైందని, గురువారం సాయంత్రంలోగా 71 శాతం దాటేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బీఎల్ఓ యాప్‌పై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఫీల్డ్‌లో ప్రత్యక్షంగా పర్యటిస్తూ సిబ్బందికి మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యుల వివరాల మ్యాపింగ్‌లో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. జనగణనలో 92 శాతం, ఎస్ఐఆర్ మ్యాపింగ్‌లో 71 శాతం పురోగతి సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం అధికారులు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పగల స్థాయిలో అంశాలపై పూర్తి అవగాహన మరియు పట్టు సాధించాలని సూచించారు.

# బ్లాక్ స్పాట్స్ వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు గట్టి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు గుర్తించిన బ్లాక్ స్పాట్ ల వద్ద అవసరమైన ఏర్పాట్లు, మరమ్మతులు, నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆదోని పట్టణంలోని నూతన బైపాస్ రోడ్ పరిధిలో ఉన్న బ్లాక్ స్పాట్లను జిల్లా కలెక్టర్ ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే, రవాణా, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని, ప్రజల ప్రాణ రక్షణ ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య అంశమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆదోని వై జంక్షన్ నుండి ఆలూరు బైపాస్ వరకు సుమారు 7.5 కిలోమీటర్ల మేర నూతన రహదారి నిర్మాణం చేపట్టినప్పటికీ, ఇంకా కొన్ని కీలకమైన పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా జంక్షన్ ఇంప్రూవ్‌మెంట్ పనులు, వర్షపు నీటి పారుదల కోసం సమగ్ర డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు, విద్యుత్ తీగల మార్పిడి, రోడ్డు భద్రత సూచిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, సైడ్ సిగ్నల్స్, స్పీడ్ వార్నింగ్ బోర్డులు వంటి పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో తక్షణమే నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన పనులను వేగవంతం చేయడానికి రెవెన్యూ, నేషనల్ హైవే, రవాణా మరియు పోలీసు శాఖలతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి శాఖ నిర్దేశించిన గడువు లోపు పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు సూచించిన అభివృద్ధి, రోడ్డు భద్రత పనులను కూడా ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తామని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, సంబంధిత శాఖల అధికారులు కలిసి ఆదోని బైపాస్, ఆరెకల్, బనవాసి, చిలకలడోన, మంత్రాలయం మార్గంలోని ప్రమాదకర బ్లాక్ స్పాట్లను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో రహదారి పరిస్థితులు, ట్రాఫిక్ ప్రవాహం, హెచ్చరిక సూచికల అవసరం, ప్రమాదాల కారణాలు వంటి అంశాలను సమీక్షించి,



తక్షణ భద్రతా చర్యలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు సురక్షితంగా ప్రయాణించేలా రహదారుల అభివృద్ధితో పాటు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, సమర్థవంతంగా పని చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి. పార్థసారథి మాట్లాడుతూ ఆదోని వై జంక్షన్ వద్ద నిర్మించిన నూతన బైపాస్ రహదారిలో ప్రజల భద్రత, వాహనదారుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని కీలక మౌలిక సదుపాయాలు అత్యవసరంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారిపై నీరు నిల్వ కాకుండా ఉండేందుకు సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా రాత్రి సమయంలో ప్రమాదాలు జరగకుండా తగినంత వీధి దీపాల ఏర్పాటు అవసరమని పేర్కొన్నారు. రహదారి నిర్మాణానికి సంబంధించిన కొన్ని చిన్నపాటి పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ రాష్ డ్రైవింగ్, ట్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి ఉల్లంఘనలు ప్రమాదాలకు దారితీస్తున్నాయని తెలిపారు. దీర్ఘకాలం విరామం లేకుండా వాహనాలు నడపడం కూడా ప్రమాదాలకు కారణమవుతోందని, డ్రైవింగ్ సమయంలో నిద్రమత్తు అనిపిస్తే వెంటనే వాహనాన్ని ఆపి విశ్రాంతి తీసుకున్న తర్వాతే ప్రయాణం కొనసాగించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటూనే ప్రజల్లో అవగాహన పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ మహేశ్వర్ రెడ్డి, ఆదోని (ఇంచార్జ్) సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, ఆదోని డి.ఎస్.పి (ఇంచార్జ్) భార్గవి, రవాణా శాఖ అధికారి భరత్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, దీప్తి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ మ్యాపింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్





### ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు పరిశీలన

### ఓటరు మ్యాపింగ్‌లో ఖచ్చితత్వం పాటించాలని అధికారులకు ఆదేశాలు

### స్వచ్ఛమైన ఓటరు జాబితాలే ప్రజాస్వామ్యానికి బలం : కలెక్టర్

**దొర్నిపాడు/నంద్యాల బ్యూరో, మే 27(నంది పత్రిక):-** స్వచ్ఛమైన, నిర్దిష్టమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో భాగంగా చేపట్టిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. బుధవారం దొర్నిపాడు మండలం గుండుపాపల గ్రామ సచివాలయ పరిధిలోని ఉమాపతినగర్‌లో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను తనిఖీ చేసి, నమోదు ప్రక్రియపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మెట్టుపల్లి లక్ష్మి అనే మహిళ పేరు ప్రస్తుత ఓటర్ల జాబితాలో ఉండగా, 2022 జాబితాలో లేకపోవడం గమనించిన కలెక్టర్, సంబంధిత వివరాలను ఆరా తీశారు. ఆమెకు సంబంధించిన సెల్ఫ్ డిక్లరేషన్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని సూచించగా, అధికారులు అక్కడికక్కడే పూర్తి చేశారు. అలాగే, ఆమె పుట్టినిల్లు బనగానపల్లె మండలం వెంకటాపురం గ్రామమని తెలుసుకున్న కలెక్టర్, అక్కడి పోలింగ్ స్టేషన్ నంబర్-169లో ఉన్న ఓటరు వివరాలను పరిశీలించి, కుటుంబ సభ్యుల వివరాలతో సహా పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గుండుపాపల సచివాలయాన్ని సందర్శించిన కలెక్టర్, సిబ్బందితో సమావేశమై ఓటరు మ్యాపింగ్, ఫీల్డ్ స్థాయి సర్వే విధానం, సెన్సస్ ప్రక్రియ అమలు తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయ పరిధిలో సెన్సస్ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో సిబ్బంది పనితీరు, ఇంటింటి ధృవీకరణ విధానం, ఓటరు మ్యాపింగ్ ఖచ్చితత్వంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, తప్పులులేని ఓటర్ల జాబితా తయారు చేయాలని సూచించారు. అలాగే, ఎన్నికల ప్రక్రియలో వినియోగిస్తున్న పీఎంయూ యాప్ పనితీరు, డేటా నమోదు విధానం, సాంకేతిక సమస్యలపై కూడా సిబ్బందిని అడిగి తెలుసుకుని తగిన సూచనలు చేశారు.

## టీడీపీ పుట్టకముందు ముస్లింలకు రాజకీయ గుర్తింపు ఎక్కడుంది?:

తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించక ముందు రాష్ట్రంలో ముస్లింలకు రాజకీయ గుర్తింపు ఎక్కడ ఉందని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్ ప్రశ్నించారు. ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు కులమతాలకు అతీతంగా అందరినీ సమానంగా చూసిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని ఆయన అన్నారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మహానాడు2026 కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఎంతో మంది మైనార్టీ సోదరులను చేరదీసి, వారికి రాజకీయ జీవితాన్ని, ఉన్నత పదవులను కల్పించిన ఘనత టీడీపీదేనని స్పష్టం చేశారు.

# కర్నూలు నగరంలో ట్రాఫిక్ మళ్లింపు...

### ప్రజలు సహకరించాలి :



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** రేపు బక్రీద్ పండుగ సందర్భంగా కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాల మేరకు గురువారం ఉదయం 6 గంటల నుంచి ప్రార్థనలు ముగిసే వరకు కర్నూలు నగరంలో ట్రాఫిక్ మళ్లింపు అమల్లో ఉంటుందని కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులను కర్నూలు టౌన్‌లోకి అనుమతించకుండా తిప్పమ్మకొట్టం నుంచి నేషనల్ హైవేపైకి మళ్లిస్తారు. ఆర్టీసీ బస్టాండ్ ఔట్ గేట్ నుంచి బయలుదేరే ఆర్టీసీ బస్సులను బళ్లారి చౌరస్తా, గుత్తి పెట్రోల్ బంక్, బిర్లా జంక్షన్, సీ క్యాంపు సర్కిల్ మీదుగా నంద్యాల చెక్‌పోస్టు వైపు మళ్లిస్తారు. అలాగే నంద్యాల చెక్‌పోస్టు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులను మద్దూరునగర్ వద్ద డైవర్షన్ చేసి బిర్లా జంక్షన్, గుత్తి పెట్రోల్ బంక్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్‌కు పంపిస్తారు. ట్రాఫిక్ మళ్లింపుల నేపథ్యంలో ప్రజలు పోలీసులకు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని ట్రాఫిక్ సిఐ కోరారు.

# మహిళల అభివృద్ధికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు

### ఎం ఎస్ ఎం ఈ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానం

### స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా ఎదగాలని బీసీ రాజారెడ్డి సూచన



**బనగానపల్లె, మే 27 నందిపత్రిక** మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు వచ్చి ఆర్థిక స్వావలంబన సాధించాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు.

బుధవారం బనగానపల్లె నాలుగో సచివాలయంలో ఎం ఎస్ ఎం ఈ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఆయన సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎం ఎస్ ఎం ఈ కోఆర్డినేటర్ సునీల, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఫక్రుబి, బ్యూటీషియన్ ట్రైనర్ మెహరాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ శిక్షణలో భాగంగా మహిళలకు టైలరింగ్, కంప్యూటర్, బ్యూటీషియన్, అల్లికలు, నేత, ఎంబ్రాయిడరీ తదితర విభాగాల్లో నాలుగు నెలల పాటు ఉచిత శిక్షణ అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ మహిళలు గతంలో ఇంటి పనులకే పరిమితమయ్యేవారని, ప్రస్తుతం వ్యాపారం, ఉద్యోగం, రాజకీయాలు, స్వయం ఉపాధి వంటి అనేక రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. మహిళలు ధైర్యసాహసాలతో ముందుకు సాగి చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ఆసక్తి చూపాలని సూచించారు. అలాంటి మహిళలకు ప్రభుత్వం నుంచి పూర్తి ప్రోత్సాహం అందుతుందని తెలిపారు.

# 29 వ తేదీన మండల సర్వసభ్య సమావేశం

**జూపాడు బంగ్లా :మే: 27 : (నంది పత్రిక)** మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ ఎం. నీలమ్మ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో డి.గోపికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ సమావేశపు హాల్ నందు జరిగే సాధారణ సర్వసభ్య సమావేశానికి మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మండల మరియు గ్రామస్థాయి అధికారులు అందరూ హాజరు కావలసిందిగా ఎంపీడీవో కోరారు. వివిధ శాఖలపై జరిగే సమీక్షకు మండల స్థాయి అధికారులు అవసరమైన వివరాలతో తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా కోరుతున్నట్లు ఎంపీడీవో డి. గోపికృష్ణ తెలిపారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడండి

### మండల రెవెన్యూ అధికారులకు ఆర్‌డీవో నరేంద్రనాథ్ రెడ్డి సూచన

**బనగానపల్లె, మే 27 నందిపత్రిక** రెవెన్యూ అంశాలపై ప్రజలనుండి వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వద్దని ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించాలని బనగానపల్లె ఆర్డీఓ నరేంద్రనాద్ రెడ్డి మండల రెవిన్యూ అధికారులు గ్రామ అధికారులకు సూచించారు. బుధవారంబనగానపల్లె తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌డీవో ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనాభా విధులు, రెవెన్యూ అంశాలు , పెండింగ్ దరఖాస్తులు, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై గ్రామ రెవెన్యూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్‌డీవో మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. గ్రామస్థాయిలో వచ్చే భూ సంబంధిత సమస్యలను సమయానికి పరిష్కరించి ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం పెంచేలా పనిచేయాలని సూచించారు. అలాగే జనాభా కు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని, ప్రతి అంశంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. రెవెన్యూ రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్‌ఐ ప్రవీణ్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ శేషాద్రి డేవిడ్, ఏఓ,వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రత్యేక సమగ్ర సవరణ

**ప్రతి పోలింగ్ కేంద్రానికి తప్పనిసరిగా బిఎల్ఏలను నియమించాలి**

**ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ**

**సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితా ప్రచురణ**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, మే 27(నంది పత్రిక):–** స్వచ్ఛమైన, ఖచ్చితమైన మరియు పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పన లక్ష్యంగా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ సార్ ) 2026 కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల అవగాహన సమావేశంలో ఆమె పాల్గొని సవరణ కార్యక్రమానికి సంబంధించిన ముఖ్యాంశాలను వివరించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ రామునాయక్, ఈఆర్ఓలు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి ఎ.ప్రదీప్, బిఎస్పీ పార్టీ ప్రతినిధి కె.శ్రీనివాసులు, బిజెపి పార్టీ ప్రతినిధి కె.చంద్రశేఖర్, సిపిఐ పార్టీ ప్రతినిధి పుల్లా నరసింహులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి రియాజ్ బాషా, టిడిపి పార్టీ ప్రతినిధి పి. ప్రసాద్ రెడ్డి, వైఎస్సార్ సిపి పార్టీ ప్రతినిధి సాయిరామ్ రెడ్డి, జనసేన పార్టీ ప్రతినిధి పి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ఓటర్ల జాబితా నాణ్యతను మరింత మెరుగుపరచడమే ప్రధాన ఉద్దేశమన్నారు. గతంలో 2002 సంవత్సరంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించగా, అనంతర కాలంలో నిరంతర ఓటరు జాబితా నవీకరణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు, డూప్లికేట్ నమోదుల నిర్మూలన, ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాల బదిలీ, కొత్తగా 18 సంవత్సరాలు నిండిన అర్హుల నమోదు వంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ – 2026 కార్యక్రమంలో భాగంగా జూన్ 5 నుండి 14 వరకు సన్నాహక కార్యక్రమాలు, సిబ్బందికి శిక్షణ, గణన ఫారాల ముద్రణ చేపడతామన్నారు. అనంతరం జూన్ 15 నుండి జూలై 14 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి పాక్షికంగా ముందే వివరాలు నింపబడిన ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి తిరిగి సేకరిస్తారన్నారు. ఇదే సమయంలో పోలింగ్ కేంద్రాల సహేతుకీకరణ ప్రక్రియ కూడా కొనసాగుతుందని తెలిపారు. జూలై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించబడుతుందని, జూలై 21 నుండి ఆగస్టు 20 వరకు క్లెయిములు మరియు అభ్యంతరాల స్వీకరణకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. అనంతరం సెప్టెంబర్ 18 వరకు విచారణలు, దావాలు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ కొనసాగి, అన్ని ప్రక్రియలు పూర్తైన తర్వాత సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితా విడుదల చేయబడుతుందని కలెక్టర్ వెల్లడించారు. ప్రతి ఇంటికి వెళ్లే బిఎల్ఓలు ఓటర్లకు ముందుగా ముద్రితమైన ఎన్యుమరేషన్ ఫారాలను అందజేస్తారని, వాటిలో పేరు, ఎపిక్ నంబర్, చిరునామా, పోలింగ్ స్టేషన్ వివరాలు ఇప్పటికే ముద్రించి ఉంటాయని తెలిపారు. ఓటర్లు వాటిని పరిశీలించి అవసరమైన సవరణలు చేసి తిరిగి సమర్పించాలని సూచించారు. ఫారం సమర్పించని వారి పేర్లు ముసాయిదా జాబితాలో పొందుపరచబడకపోవచ్చని స్పష్టం చేశారు. ఇల్లు తాళం వేసి ఉన్న సందర్భాల్లో బిఎల్ఓలు కనీసం మూడు సార్లు సందర్శించి ఫారాల పంపిణీ, సేకరణ చేపడతారని చెప్పారు. కొత్తగా ఓటరు హక్కు పొందే వారు ఫారం–6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఓటరు వివరాల్లో మార్పులు లేదా బదిలీల కోసం ఫారం–8, అభ్యంతరాలు లేదా తొలగింపుల కోసం ఫారం–7 వినియోగించవచ్చని వివరించారు. 17 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ముందుగానే దరఖాస్తు చేసుకుంటే, 18 సంవత్సరాలు నిండగానే ఓటు హక్కు ఆటోమేటిక్‌గా లభించే విధానం అమల్లో ఉందన్నారు. 2002 నాటి ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్ల ప్రస్తుత స్థితిపై మ్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతోందని, జిల్లాలో ఇప్పటివరకు సుమారు 69 శాతం మేర ఈ ప్రక్రియ పూర్తయిందన్నారు. బిఎల్ఓ యాప్‌లోని "సార్ మాపింగ్ " ఫీచర్ ద్వారా పాత ఓటరు వివరాలను ప్రస్తుత వివరాలతో అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. సెన్సస్ విధుల కారణంగా కొంత ఆలస్యం జరిగినప్పటికీ, త్వరితగతిన ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారంలో ఆధార్ నంబర్ నమోదు పూర్తిగా ఐచ్ఛికమని, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ఆధార్ కేవలం గుర్తింపు రుజువుగా మాత్రమే పరిగణించబడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆధార్ ఆధారంగా పుట్టిన తేదీ, చిరునామా లేదా పౌరసత్వాన్ని నిర్ధారించలేమన్నారు. అయితే ఎన్నికల చట్టాల ప్రకారం గుర్తింపు ధృవీకరణ కోసం ఆధార్ వినియోగించవచ్చని తెలిపారు. అలాగే ఫారంలో తండ్రి, తల్లి లేదా జీవిత భాగస్వామి పేరు, అందుబాటులో ఉంటే వారి ఎపిక్ నంబర్లు, మొబైల్ నంబర్ వంటి వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఫారం సమర్పించిన తర్వాత బిఎల్ఓ సంతకం చేసిన ప్రతిని ఓటరుకు రశీదుగా అందజేస్తారని వివరించారు. ప్రత్యేక సమగ్ర సవరణ విజయవంతం కావాలంటే రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ కేంద్రానికి తప్పనిసరిగా బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కలెక్టర్ సూచించారు. బిఎల్ఓలు, బిఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తే మరింత ఖచ్చితమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించవచ్చని పేర్కొన్నారు.

# రెడ్ స్టార్ మాదాల రంగారావుకు సిపిఐ నేతల ఘన నివాళి

**విప్లవ భావజాలాన్ని సినిమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లిన మహానుభావుడు**

**బనగానపల్లెలో సిపిఐ, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం**



**బనగానపల్లె, మే 27 నందిపత్రిక** విప్లవ సినీ నటుడు, దర్శకుడు, నిర్మాత 'రెడ్ స్టార్' మాదాల రంగారావు 8వ వర్ధంతి సందర్భంగా బనగానపల్లె పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ మాదాల రంగారావు వామపక్ష భావజాలంతో పేద ప్రజల సమస్యలను సినిమాల ద్వారా సమాజానికి తెలియజేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అవినీతి, అణచివేత, సామాజిక అన్యాయాలపై ఆయన తెరకెక్కించిన చిత్రాలు ప్రజల్లో చైతన్యాన్ని నింపాయని పేర్కొన్నారు. ప్రజానాట్యమండలిలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ విప్లవ ఉద్యమాలకు బలమైన మద్దతు అందించిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. మాదాల రంగారావు భౌతికంగా దూరమైనప్పటికీ ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. విప్లవ సినిమాల ద్వారా ప్రజలకు చైతన్య స్ఫూర్తి కలిగించిన నటుడు, దర్శకుడు, నిర్మాతగా "రెడ్ స్టార్"గా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి, సిపిఐ మండల కార్యదర్శి శివయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు, సుబ్బారెడ్డి, సిపిఐ మండల సమితి సభ్యులు సుబ్రహ్మణ్యం, గంగన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద మునయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్వల గ్రామంలో వృద్ధుని అనుమానాస్పద మృతి.

**కేసముద్రం, మే 27(నంది పత్రిక):** కేసముద్రం మండలం కల్వల గ్రామంలో బుధవారం అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ఈ మేరకు కేసముద్రం ఎస్ఐ కె.క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం 8:30 గంటలకు కల్వల గ్రామానికి చెందిన గంట ప్రభాకర్ రెడ్డి(70) తన ఇంటిలో అనుమానాస్పదంగా చనిపోయి ఉండగా అతని ఇంటికి పని నిమిత్తం వెళ్ళిన శ్రీరామ్ రమేష్ అనే వ్యక్తి ప్రభాకర్ రెడ్డి చనిపోయి ఉండటం చూసి అతని తమ్ముడైన గంట గోపాల్ రెడ్డికి విషయాన్ని ఫోన్ ద్వారా చెప్పగా అతను వచ్చి చూసేసరికి మృతుడు తన ఇంట్లోని బెడ్ పైన అనుమానాస్పదంగా చనిపోయి పడి ఉన్నాడు. మృతుని తమ్ముడైన గంట గోపాల్ రెడ్డి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కేసముద్రం ఎస్ఐ కె.క్రాంతి కిరణ్ తెలిపారు.

# ఉమామహేశ్వరం ఇనాం గ్రామంలో 39 మంది రైతులకు 83.64 ఎకరాల ఇనాం భూములపై రైతువారి పట్టాల పంపిణీ





**రైతులకు శాశ్వత భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం**

**తాడేపల్లి శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్**

**బీమవరం బ్యూరో చీఫ్ మే 27 నంది పత్రిక** పెంటపాడు మండలం ఉమామహేశ్వరం (ఇనాం గ్రామం)లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇనాం భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ అర్హులైన రైతులకు రైతువారి పట్టాల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లి శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొని 39 మంది రైతులకు మొత్తం 83.64 ఎకరాల ఇనాం భూములకు సంబంధించిన రైతువారి పట్టాలను అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఇనాం భూముల సమస్యలను పరిష్కరించి రైతులకు భూ హక్కులు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమమని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులను పూర్తిస్థాయి పరిశీలన అనంతరం ఎంపిక చేసి పట్టాలు జారీ చేశామని పేర్కొన్నారు. త్వరలోనే రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఆన్‌లైన్ నమోదు పూర్తైన వెంటనే అడంగల్ రికార్డుల్లో భూ యజమానుల పేర్లు నమోదవుతాయని తెలిపారు. జిల్లాలో ప్రతి రైతుకూ తప్పులులేని పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇనాం భూముల సమస్య పరిష్కారంలో గ్రామస్తులు, రెవెన్యూ సిబ్బంది అందించిన సహకారానికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. భూములకు సంబంధించిన సందేహాలు ఉంటే సంబంధిత మండల తహసీల్దార్‌ను సంప్రదించాలని రైతులకు సూచించారు. తాడేపల్లి శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందన్నారు. రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి పారదర్శకతతో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేశామని తెలిపారు. మొదటి విడతలో భాగంగా 39 మంది రైతులకు రైతువారి పట్టాలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ పట్టాల ద్వారా రైతులకు భూములపై పూర్తి యాజమాన్య హక్కులు లభిస్తాయని, తద్వారా బ్యాంకు రుణాలు, పంట పెట్టుబడి సాయం, ఇతర ప్రభుత్వ పథకాలు సులభంగా పొందగలరని తెలిపారు. అదేవిధంగా ఈ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ. 1.96 లక్షలు అందజేసినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని వికలాంగులకు పింఛన్లు నిరంతరంగా అందేలా దాతల సహకారంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఇన్‌చార్జి ఆర్డీవో కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసీల్దార్ సునీల్ కుమార్ చేతుల మీదుగా రైతులకు పట్టాలు అందజేశారు. కార్యక్రమానికి ముందుగా గ్రామస్తులు మంగళ వాయిద్యాలతో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు. గ్రామ దేవత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం గ్రామంలోని చిన్నారులతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోలాటం ఆడి గ్రామస్తులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఇన్‌చార్జి రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, మండల తహసీల్దార్ సునీల్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీలక్ష్మి, ఎంపీడీవో రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్లు, వీఆర్వోలు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



# గంట ప్రభాకర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కేసముద్రం, మే 27(నంది పత్రిక):** కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి సోదరుడు గంట ప్రభాకర్ రెడ్డి బుధవారం ఆకస్మిక మరణం చెందడంతో వారి నివాసానికి వెళ్ళి గంట ప్రభాకర్ రెడ్డి భౌతికయానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ నివాళులర్పించి, గంట ప్రభాకర్ రెడ్డి పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, గ్రామ సర్పంచులు, జిల్లా నాయకులు, కేసముద్రం మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ.




**కేసముద్రం, మే 27(నంది పత్రిక):** సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందుండే లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం ఆధ్వర్యంలో లయన్ మారగాని కృష్ణ కుమారుడు మారగాని సత్యకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని మజ్జిగ పంపిణీ చేసి సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సమాజ సేవే తమ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు లక్కాకుల సత్యనారాయణ, రాపాక కుమారస్వామి, రుద్ర శ్రీకాంత్, చల్లమల్ల కిరణ్ కుమార్, చింత కరుణాకర్, ముదిరెడ్డి శ్రీనివాస్, మడిపెద్ది వెంకటేష్, మారగాని శ్రీధర్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వుతున్న విషయంపై కలెక్టర్ కు ఫిర్యాదు.

**కేసముద్రం, మే 27(నంది పత్రిక):** కోరుకొండపల్లి గ్రామ ఊరచెరువులో నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా మట్టి తవ్వుతున్న విషయంపై బుధవారం జిల్లా కలెక్టర్ కు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామంలోని ఊరచెరువు 83 ఎకరాల విస్తీర్ణం కలిగి, 400 ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. ఈ చెరువులో గత వారం రోజుల నుంచి అక్రమంగా చెరువు మట్టిని తవ్వుతున్నారు. తవ్విన మట్టిని ఈ ప్రాంతంలో కాకుండా వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం అక్రమంగా తరలిస్తున్నారు. చెరువులో నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పగలు, రాత్రి తేడా లేకుండా యంత్రాలతో కొలతలు లేకుండా మట్టిని ఇష్టారాజ్యంగా తవ్వుతున్నారు. చెరువులో ఏడు నుంచి ఎనిమిది అడుగుల లోతు మట్టిని తవ్వారు. తవ్విన గుంతల్లో నీరు నిండితే మనుషులు, పశువులు పడి చనిపోయే ప్రమాదం ఉంది. అలాగే చెరువు యొక్క నీటి సామర్థ్యంలో తేడా వచ్చి, చెరువు కట్టకు కూడా ప్రమాదం పొంచి ఉంది. ఇలా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా చెరువుమట్టిని తవ్వుతున్న వారిని వెంటనే అడ్డుకొని చెరువును కాపాడాలని కలెక్టర్ ను వేడుకున్నారు. కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వారిలో బీరం రాంమ్మోహన్ రెడ్డి, చొప్పరి శేఖర్, పనికర కొమురయ్య. దాసరి సాయిలు తదితరులు ఉన్నారు.



# నంద్యాల 19 వ వార్డు టీడీపీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల సిటీ బ్యూరో మే 27 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణ పరిధిలోని 19వ వార్డు పొన్నాపురం కాలనీ, పొన్నాపురం గ్రామానికి సంబంధించి నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ (టీడీపీ) వార్డు కార్యాలయాన్ని బుధవారం అత్యంత ఘనంగా ప్రారంభించారు. మొదటగా బైక్ ర్యాలీతో ప్రారంభించి అనంతరం వార్డు ఇంచార్జి షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. మంత్రి ఎన్ఎండి ఫరూక్ తో పాటు నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నంద్యాల నియోజకవర్గ పరిశీలకులు (అబ్జర్వర్) నారాయణ స్వామి, మాజీ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు గారు కలిసి రిబ్బన్ కట్ చేసి నూతన వార్డు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను త్వరితగతిన తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడానికి, పార్టీ శ్రేణులను మరింత బలోపేతం చేయడానికి ఈ వార్డు కార్యాలయం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు . ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వార్డు నాయకులు, కార్యకర్తలు నిరంతరం శ్రమించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంలో చొరవ చూపిన వార్డు ఇంచార్జి షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) ను మంత్రి ఫరూక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మునియార్ ఖలీల్ , మాజీ కౌన్సిలర్లు వాకా శివశంకర్ యాదవ్ , సుంకన్న, జనార్ధన్, నాగేశ్వరరావు, మిద్దె ఉసేని, విజయ గౌరీ, టింబర్ డిపో గఫర్, శంకర్, సుబ్బు స్థానిక తెలుగుదేశం పార్టీ వార్డు నాయకులు, కార్యకర్తలు, పొన్నాపురం కాలనీ మరియు గ్రామానికి చెందిన ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి, మాజీ ఎమ్మెల్యే

**సోదరభావం, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని ఇరువురి వ్యాఖ్య**

**ప్రజలందరూ ఆనందంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించిన నేతలు**





**బనగానపల్లె, మే 27 నందిపత్రిక** బక్రీద్ పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ సోదరులకు రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపినట్లు బుధవారం వారి వారి కార్యాలయ వర్గాలు తెలిపాయి. బక్రీద్ పండుగ త్యాగానికి, భక్తికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని మత సామరస్యాన్ని పెంపొందించే ఈ పండుగను ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారాని పేర్కొన్నారు.ప్రతి పండుగ సమాజంలో ఐక్యతను పెంపొందించేదిగా ఉండాలని, అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి జీవించడం సమాజాభివృద్ధికి ఎంతో అవసరమని వారు అన్నారు.ముస్లిం మైనార్టీ సోదరుల కుటుంబాల్లో సుఖసంతోషాలు నెలకొనాలని, రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. అలాగే యువత మంచి మార్గంలో ముందుకు సాగి సమాజాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.బక్రీద్ పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ వారు శుభాకాంక్షలు తెలియజేసినట్లు అందులో పేర్కొన్నారు.

## పండుగ వాతావరణంలో మహానాడు

**ఆళ్లగడ్డలో పది చోట్ల మహానాడు**

**ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**



**ఆళ్లగడ్డ మే 27** : ఆళ్లగడ్డలోని ఆరు మండలాలలో పది చోట్ల మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. పట్టణంలోని డాక్టర్ రామలింగారెడ్డి కళ్యాణ మండపం హాల్ లో మహానాడు మీచువల్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, జగద్విఖ్యాత్ రెడ్డి లు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్క్రీన్ లో మహానాడు లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఇతర మంత్రులు ఎమ్మెల్యేలు టిడిపి నాయకులు తెలియజేసిన వివిధ అంశాలను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తో పాటు ఆళ్లగడ్డ పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు శ్రద్ధగా విన్నారు. అనంతరం ఏమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ తాలూకాలో 10 చోట్ల మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిం చామన్నారు. మహానాడు కార్యక్రమాలకు వివిధ మండలాలలో కార్యకర్తలు నాయకులు, మహిళలు సైతం పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ తాలూకా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భూమా కుటుంబ అభిమానుల మధ్యలో మహానాడు కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇస్తున్న సంక్షేమ పథకాల అన్ని ప్రజలందరికీ అందుతున్నాయని అభివృద్ధి సంక్షేమాన్ని సమపాలుగా చేయడం ముఖ్యమంత్రి ఉన్నారు. ఈ మహానాడు కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష, నాగిరెడ్డి పల్లె శేఖర్ రెడ్డి, పడకండ్ల సుధాకర్ రెడ్డి, జాఫర్ రెడ్డి, బీరువాల భాస్కర్ , శ్రీనివాసరెడ్డి నరసయ్య,నాగాంజనేయులు, సీనియర్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పంచ్ ప్రభాకర్ వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలి



## ఆర్యవైశ్యుల జోలికి వస్తే ఖబద్దార్

**ఆళ్లగడ్డ,ప్రతినిధి మే 27 నంది పత్రిక** సోషల్ మీడియా వేదికగా పంచ్ ప్రభాకర్ ఆర్యవైశ్య పెద్దలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని న్యాయవాది, నంద్యాల జిల్లా ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు తొమంద్రు వినోద్ కుమార్, ఆళ్లగడ్డ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవి శెట్టి హరీష్ బాబు డిమాండు చేశారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారిశాలలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా తొమ్మంద్రు వినోద్ కుమార్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఆర్య వైశ్యసంఘం. ఆళ్లగడ్డ ఆర్య వైశ్యసంఘం, అవోపా, యువజసంఘం, సేవాదళ్, వివిధసంఘాల ప్రతినిధులు సమావేశమై సంయుక్తంగా పంచ్ ప్రభాకర్ వ్యాఖ్యలను ఖండించారన్నారు. కొన్ని రోజులుగా పంచ్ ప్రభాకర్ సేవాభావంతో ఉండే ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.వ్యక్తిగతంగా ఉంటే అవసరమైన చోట గళం విప్పాలని ఆర్యవైశ్యులను, మా సేవాభావాన్ని అనవసరంగా విమర్శించవద్దని హితవు పలికారు. చరిత్ర ప్రకారం మహాత్మాగాంధీ, అమరజీవి పొట్టిశ్రీరాములు, పెండేకంటి వెంకటసుబ్బయ్య, రోశయ్యలు అని గుర్తు చేశారు. కులపెద్దగా ఆర్య వైశ్యులు గొప్పగా చెప్పుకునే టిజి వెంకటేష్ తో పాటు తామందరం సేవాభావంతోనే ముందుకు సాగడం తప్ప ఒకరిని కించపరచడం విమర్శించడం వంటి వాటికి దూరమన్నారు. సేవ చేయాలన్న లక్ష్యంతో ఆర్యవైశ్యులు సొంత నిధులతో సమాజానికి సేవలు అందిస్తున్నారన్నారు. కులమతాలకు అతీతంగా మమేకమై జీవనం సాగిస్తున్నామన్నారు. పంచ్ లు

ఉంటే ఎక్కడైనా వేసుకోవాలని ఆర్యవైశ్యులను టార్గెట్ చేయవద్దని సూచించారు. సేవ చేయాలన్న లక్ష్యంతో ఆర్యవైశ్యులు జీవనం సాగిస్తూ వృత్తిలో వచ్చిన దాంట్లో కొద్దిగా సేవా కార్యక్రమాలకు వ్యయం చేస్తూ సేవను కులమతాలకు అతీతంగా అందరికీ అందిస్తున్నామన్నారు. అవోపా ద్వారా వేసవిలో శీతలనీటి చలివేంద్రాలు, వాసవీ సేవాదళ్ ద్వారా మజ్జిగ పంపిణీతో పాటు వైకుంఠరథం, ఫ్రీజర్ బాక్సు, వైకుంఠక్షేత్రంలో సౌకర్యాలు కులమతాలకు అతీతంగా అందరికీ అందిస్తున్న అంశాన్ని గుర్తు చేశారు. ఆర్యవైశ్యులను కించపరుస్తూ మాట్లాడితే సహించేది లేదన్నారు. తాను ఒక న్యాయవాదిగా కేసు ఫైల్ చేస్తానని తెలిపారు.. రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి ఆర్యవైశ్య ప్రతినిదులతో చర్చించి వ్యాఖ్యలను వెనక్కు తీసుకోకపోతే ఎంతకైనా పోరాడతామని ఖబర్దార్ అని హెచ్చరించారు. సేవాభావాన్ని తక్కువ చేసి మాట్లాడితే సహించమన్నారు. ఆర్యవైశ్య పెద్దలు టిజి. వెంకటేష్ పై వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు. ఏది మాట్లాడినా చెల్లుబాటు అవుతుందని ఆర్యవైశ్యుల జోలికే వస్తే చెల్లుబాటు కాదని గుర్తించి జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంఘాలు సమిష్టిగా ఈ విషయంపై పోరాటానికి ముందుకు సాగుతాయన్నారు. ఆర్య వైశ్య జాతి జోలికి వస్తే ఎవరిని వదిలిపెట్టమని వినోద్ కుమార్ హెచ్చరించారు. దేవి శెట్టి హరీష్ బాబు మాట్లాడుతూ పంచ్ ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను ఆళ్లగడ్డలోని ఆర్యవైశ్యసంఘాలన్ని సంయుక్తంగా ఖండిస్తున్నాయన్నారు. విదేశాల్లో ఉంటూ సామాజిక మాధ్యమాల ద్వారా ఏదో జరిగిందని ఊహించుకుని ఆర్యవైశ్య పెద్దలను, ఆర్యవైశ్య కుటుంబాలను హేళనగా మాట్లాడటం తగదని సూచించారు. రాజకీయంగా ఉంటే రాజకీయంగానే ఎదుర్కొవాలని ఆర్యవైశ్యులను లక్ష్యంగా చేసుకుని కించపరచడం పద్దతి కాదన్నారు. ఆర్యవైశ్యులు అంటేనే సేవాభావం, సహాయం చేయడం దేనికైనా ముందుండే వారు ఆర్యవైశ్యులన్నారు. ఈ అంశాలను అన్ని అంశాల్లో ఆర్యవైశ్యులు రుజువు చేస్తున్నారన్నారు. ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతినకుండ పంచ్ ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండు చేశారు. చేతికి ఎముకలేదు అన్నట్టుగా సహాయం చేసే మాజీ రాజ్యసభ సభ్యులు టిజి.వెంకటేష్ తీరును మరోకోణంలో చూడటం సభ్యత కాదన్నారు. పంచ్ ప్రభాకర్ విజ్ఞతతో చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని దేవి శెట్టిహరీష్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు ఆలువాల చరణ్, బైసాని రవి ప్రకాష్, కశెట్టి ప్రభాకర్,

నల్లగట్ల నిరంజన్, గుండా రవికుమార్, గోవిందరాజులు, పలుకూరి సురేష్ బాబు, తంబిరవి, సత్యనారాయణ. కొప్పురవునరసింహ, జనార్దన్, వెంకటసుబ్బయ్య, రామయ్య, పలు ఆర్యవైశ్యసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైభవంగ శ్రీ కంబగిరి లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

**పాల్గొన్న బీసీ ఇందిరా రెడ్డి**

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి సతీమణి**

**భారీగా తరలివచ్చిన భక్తులు, టిడిపి నాయకులు**



**సంజామల మే 27 నందిపత్రిక** సంజామల మండలం పేరుసోముల గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ కంబగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి 16వ కళ్యాణ మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా వైభవంగనిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ ఆమెకు పూర్ణకుంభ స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. బీసీ ఇందిరా రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడమే కాక సామాజిక ఐక్యతకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోసపూరిత ఆన్ లైన్ ప్రకటనలు నమ్మి మోసపోవద్దు

**సీఈఓ పార్థసారథి**

**ప్రధాన అర్చకులు వేణుగోపాలన్**



**ఆళ్లగడ్డప్రతినిధి మే 27, నంది పత్రిక** శ్రీ అహోబిల మఠం పరంపరాధీనశ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం అహోబిలం లో యాజమాన్”అలాగే “శ్రీమందిర్” వంటి కొన్ని అనధికారిక థర్డ్-పార్టీ ప్లాట్‌ఫారమ్‌లు, మొబైల్ యాప్‌లు అలాగే వెబ్‌సైట్లు ప్రజల నుండి పెద్ద ఎత్తున డబ్బు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందనీ, ఈ ప్లాట్‌ఫారమ్‌లు మన ఆలయం పేరిట సుదర్శన హోమం, అభిషేకం, అలాగే పానక సేవ వంటి పవిత్రమైన సేవల బుకింగ్‌లను తప్పుడు పద్ధతిలో ఆఫర్ చేస్తున్నాయనీ, ఇటువంటి మోసపూరిత ఆన్‌లైన్ ప్రకటనలను నమ్మి మోసపోవద్దని దేవస్థానం సి ఎ ఒ పార్థసారథి, ప్రధాన అర్చకులు వేణుగోపాల్ లు తెలిపారు. బుధవారం అహోబిలంలోని తమ కార్యాలయంలో వారు మాట్లాడుతూ అహోబిలంలో అధికారిక సేవలు, విరాళాలు అలాగే కానుకల సమర్పణలను కేవలం ఆలయ కౌంటర్ల ద్వారా మాత్రమే నేరుగా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఆలయ పేరును అనధికారికంగా ఉపయోగిస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నందుకు గాను ఈ ప్లాట్‌ఫారమ్‌లపై చట్టపరమైన చర్యలకు అలాగే సైబర్ క్రైమ్ ఫిర్యాదులను దాఖలు చేస్తున్నామన్నారు. అధికారిక విచారణలు అలాగే అసలైన బుకింగ్‌ల కోసం 9440120878 నంబర్లను మాత్రమే సంప్రదించాలని వారు కోరారు.

## మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి:మున్సిపల్ చైర్ పర్సన్ సునీత.



**కేసముద్రం, మే 27(నంది పత్రిక):**మహిళలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండి, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీతవెంకన్న అన్నారు. బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల రైతు వేదికలో నిర్వహించిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సఖి (బాలికల, స్త్రీల) పై అవగాహన కార్యక్రమానికి కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బాలికలు, స్త్రీలపై జరిగే హింసను అపుదాం, వారికి అండగా ఉందామని కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ అల్లం రమ నాగేశ్వర్ రావులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ కుటుంబంలో గానీ, సమాజంలో గానీ మహిళలపై హింస, వివక్ష జరిగితే వెంటనే స్పందించాలని కోరారు. మహిళలు ఎటువంటి వేధింపులు ఎదుర్కొన్నా భయపడకుండా ముందుకు రావాలని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఫాక్సో కేసు గురించి అందరిలో అవగాహన రావాలన్నారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. మహిళల కోసం మున్సిపాలిటీ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి కుమారి, మహబూబాబాద్ జిల్లా సఖీ సభ్యురాలు శ్రావణి, వార్డ్ కౌన్సిలర్లు ఉమ, విజయ, డాక్టర్ స్పందన, లాయర్ ఉష, అంగన్వాడీ టీచర్లు, మున్సిపాలిటీ ఆర్పీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## త్రిభాషా సూత్రం.. కేంద్రం, ఎన్సీఈఆర్టీలకు సుప్రీంకోర్టు నోటీసులు

ఎన్‌సీఈఆర్టీలో త్రిభాషా సూత్రానికి సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్‌ఈ, ఎన్సీఈఆర్టీలకు నోటీసులు జారీ చేసింది. జులై 1వ తేదీ నుంచి 9, 10వ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా మూడు భాషలు అభ్యసించాలని సీబీఎస్‌ఈ ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com